ర్జితవిభవాభిరాములుప్రసిద్ధగుణాఢ్యులుపుణ్యమానసుల్.

తే॥ అంగజవిలాసిరామలింగావనీంద్రుఁ, డమితగుణహారికోమరేంద్రుఁడనఁగధర్మ
శివుఁడనవిరతోత్తమధర్మశీలురగుచు, వెలసిరిలలోనలోకైకవితతయశులు.

* * *

వ॥ అభ్యుదయపరంపరాభివృద్ధిగానాయొనర్పంబూనిన పర్వతనారదోపాఖ్యానం
బనుమహాప్రబంధగంధసింధురంబునకు * * కథాప్రారంభంబెట్టిదనిన.

క॥ శ్రీనైమిశవనపుణ్యా, స్థానసదోవిశదవసతిశౌనకముఖస
న్మానితతిరోమహర్షణు, సూనునిఁగనిమ్రొక్కిపల్కెసురుచిరఫణితిన్.

End :

సీ॥ జగములన్నియుంగెల్వ-గురు, విత్తునకజుండానకూర్చు
నెడిజిగిశెలనంగజికివిమెరుంగులకోక,
గీముతమునంచెక్కెనమరుంజక్కటరులనుంగ
గ్రొత్తగానడంపఁగ్రొవ్వాడితెరంగులఁగ, బరంగెతుమదనుబాబాలనంగ ?

Colophon : Nil.

S. పర్వతనారదోపాఖ్యానము.

R. అసమగ్రము. తప్పులు లేవు. వ్రాతరోఁత. శైథిల్యగ్రంథపాతములు మెండు. అంతమునఁగొన్ని పత్రములుపోయినవి. ఆశ్వాసవిభాగముకానరాదు.

Colophon or the division into Āśvāsās is not to be found. This contains the story of two friends, Parvata and Nārada. The Ms. is incomplete.

---

181. * పాండురంగమాహాత్మ్యము. (తెనాలి రామకృష్ణకవి.)

PĀṆḌURAṄGAMĀHĀTMYAMU. (Tenāli Rāmakṛṣṇa Kavi.)

M. 284 $17\times1\frac{1}{4}$ 86 1—5 ఆ. అసమగ్రము.

182–187. * పారిజాతాపహరణము. (తిమ్మన.)

PĀRIJĀTĀPAHARAṆAMU. (Timmana.)

182.	M.	372	$16\times1\frac{3}{8}$	53		సమగ్రము.
183.	,,	373	$16\frac{1}{4}\times1\frac{1}{2}$	22		అసమగ్రము.
184.	,,	375	19×1	65		,,
185.	,,	376	18×1	22		,,
186.	,,	377	$19\times1\frac{1}{2}$	30		,,
187.	,,	456	$16\frac{1}{2}\times1$	29	ప్రథమాశ్వాసము.	అసమగ్రము.

R. 187. ముఖపత్రమున "చిల్లరపద్యము" లనిపేర్కొనఁబడె.

---

188. పుండరీకచరిత్రము. (వరదరాజు.)

PUṆḌARĪKACARITRAMU. (Varadarāzu.)

M. 230; S—$16\frac{1}{2}\times1\frac{1}{2}$; L—9; ll.—7; G—252.

Beginning:

క॥ శ్రీమద్ధార... శిఖరిజా, రిమిషకరుణిరసారచరితసుర యోగి
గ్రామణిశుభలసదరుణి, త్వామిషహ్మ... వేంకటాద్రీంద్రమణీ.

వ॥ అవధరింపుమిట్లుజనమేజయుంజూచి వైశంపాయనుండిట్లనియె.

End:

మ॥ నినుబోలన్ రచియింపనొక్క ఘనుఁడెం దేకంటి మేకానమ
జ్జననంబున్ సఫలంబు సేయుమన వైశంపాయనుండిట్లనుఁ
వినిపింతుఁ ఘనుఁడమ్మహారథునిసద్వృత్తంబు నానాసభా
జనసంభావనమిష్టకామితములీజాలుఁ విశేషించియున్.

Colophon:

గద్య॥ ఇతిశ్రీమదల మేలుమంగాసనాథతిరువేంగళనాథకరుణాకటాక్షరక్షితసకల సామ్రాజ్యవైభవకట్టహరిదాసరాజతనూభవ సాహితీభోజవరదరాజ ప్రణీతంబైనపరమభాగవతచరితంబను పుండరీక మహాప్రబంధంబునందు సర్వంసంపూర్ణం

S. పుండరీకచరిత్రము.

R. సమగ్రము. వ్రాలుమంచివి. తప్పులులేవు. శైథిల్యగ్రంథపాతములు లేవు. నెం. 177 ప్రతి Colophon అందు "పరమభాగవతచరిత్రంబనుమహాప్రబంధంబునంద" నికలదు. దీనియందు "పరమభాగవతచరితంబనుపుండరీకమహాప్రబంధంబునంద" నిగలదు. అయ్యాదియసమగ్రగ్రంథము. రెంటికిని కర్త యొకఁడే. కావుననియ్యాదియాగ్రంథమునందేక దేశముకానోవు.

This work is Puṇḍarīkacaritramu by Kaṭṭā Varadarāzu. From the colophon this appears to bear another name, Paramabhāgavatacaritramu; whereas a reference to the colophon (Serial No. 177) leads to the conclusion that it is a portion of the latter.

---

189. ప్రబంధరత్నాకరము. (పెదపాటి జగ్గన.)

PRABANDHARATNĀKARAMU. (Pedapāti Jaggana.)

M. 352; S—18½×1; L—162; ll.—4; G—3240.

Beginning:

శుక్లాంబరధరం × శాంతయే.

క॥ గజముఖుని యేకదంతుని, త్రిజగన్నుతుపరమపురుషు త్రిపురారిసుతుఁ
భుజగేంద్రహారుగణపతి, విజితేంద్రియుఁగొలుతుసకలవిద్యలకర్తఁ.

*   *   *

ఉ॥ అంకముచేరి శైలతనయా స్తనదుగ్ధములాను వేళ * *

తే॥ శ్రీజగన్నాయకుడు సమాశ్రితనిధాన, మాదరంబుననిట్లనియానతిచ్చె.

ఉ॥ ఆరయ రామ ప్రెగ్గడకులాగ్రణి గంగయమంత్రి జగ్గనా
పేరిటివాఁడ వెప్పుడుఁ సుప్రేమఘనంబగుమాకు నీపయిన్
గారవలీల నీవుసమకట్టిన మేలిమి కావ్యసారమిం
పారగ మత్సమర్పణము శాశ్వతకీర్తిగ చేయునావుడున్.

వ॥ మనమున ప్రమోదాయత్తచిత్తుండనై యిట్లని వితర్కించితి.

* * *

వ॥ అనికృతనిశ్చయుండనై జగన్నాథదేవర కరుణాసుధాసారంబున కావ్యసా
బొనరింపప్రారంభించుమదీయ వంశావతారంబభివర్ణించెద.

తే॥ * * భవ్యగుణునికశ్యపబ్రహ్మమాని.

శా॥ ఆమానీంద్రుశుభాన్వయప్రకటదుగ్ధాంభోధిశుభ్రాంశుఁడౌ
రామాప్రెగ్గడగంగరాజునకువిభ్రాజద్యశఃస్ఫూర్తి వ
ల్లామాత్యుండుదయించి కాంచెనురుభవ్యాకారులం బేర్మినా
రామామాత్యాగ్రణిగంగరాయనిసముద్యద్బంధుమందారులన్.

వ॥ అందగ్రజుండు.

ఉ॥ దండెగు ప్రత్తిపాటిపురధాముఁడుమల్లన?
నిండిన వేడ్కనారరథినీపతివీరమనుజ్ఞ వివాహమై
కొండయతిమ్మమంత్రిమణికోవిదులంగని యెన్ ప్రసూనకో
దండజయంతతుల్యసముదంచితరూపవిలాసవంతులన్.

వ॥ తదనుజుండు.

చ॥ శరనిధికన్యకామణిని శౌరివరించినసొంపునన్ మనో
హరగుణశాలిగంగసచివాగ్రణిసమ్మతి బెండ్లియాడెనా
హరితపవిత్రగోత్రుఁడగునబ్బురిలింగనకూర్మి పుత్రిసు
స్థిరగుణధాత్రిచానమనశేషశుభాంచితగాత్రి నుర్వరన్.

చ॥ సతతముసజ్జనార్థిబుధసన్నుతులై విలసిల్లునట్టిదం
పతులకునుద్భవించితిమిపంకజనాభుకృపాసమృద్ధిచే
ధృతినమరాద్రితుల్యులగుతిమ్మయవల్లయలున్సమున్నత
స్థితికవిమిత్రబాంధవవిధేయుఁడజంగనమంత్రివర్యుఁడన్.

శా॥ భారద్వాజనితాంతగోత్రుఁడనిచెప్పన్మించునౌదార్యశౌచల్
సూరామాత్యునినమ్మను . . . సంశోభాంగినుద్వాహమై
సారోదారుఁడుతిమ్మమంత్రిగనియెన్సత్పుత్రులన్ వెంగళిన్
గారామొప్పగకొండమంత్రిమణినాగంగయ్యచానార్యులన్.

వ॥ తదనుజుండు.

తే॥ లలిభరద్వాజగోత్రుఁడౌ వెలఁగలేంటి
కొండనామాత్యశేఖరుకూర్మిపుత్రి
వసుధరామాంబపెండ్లియైవల్లమంత్రి
మదనసమమూర్తిసింగనామాత్యుగనియె.

సీ॥ శాశ్వతవిక్రమైశ్వర్యసంపదలందు, కపికేతువృషకేతుగరుడకేతు
భుజబలకారుణ్యభూరిప్రతిజ్ఞల, బలరామురఘురామపరశురాము
సత్కార్యవితరణసౌందర్యములయందు, భానుపన్నగభానుప్రసవబాణు
ఘనతరమానసత్కాంతిపెన్నిధులందు, రారాజుద్విజరాజురాజరాజు

తే॥ సాటిచేయఁగదగుచతురుదధివేష్టి, తావనీచక్రరాజసభాంతరముల
రమ్యతరభాగ్యగుణశాంతిరామప్రెగడ, మంత్రిగంగయవల్లనామాత్యవరుని.

వ॥ తదనుసంభవుండు.

సీ॥ శ్రీపదపాటిపురిపాలగోపాల, కృష్ణప్రసాదితశ్రీలవెలసి
ఘనవైష్ణవమతజ్ఞకందాళతిరుమలా, చార్యకృపాకటాక్షమునవలరి
కావ్యలక్షణలక్ష్యగణితాదిసత్కళా, ప్రజ్ఞావిశేషవైభవముగలిగి
రాజవిద్వత్సభారసికబాంధవమాన, నీయధర్మాచార్యనియతిమెరసి

తే॥ మల్లప్రెగ్గడవీరనామాత్యపుత్రి, రామనభిరామగుణధామరామనామ
కామినీమణిబెండ్లియైఘనగృహస్థ, మహిమచెన్నొందుజగ్గనమంత్రివరుఁడు.

* * *

క॥ * * కరుణాశరణునకు శ్రీజగన్నాథునకున్.

వ॥ * * * నవరసోత్పత్తియుననువర్ణనంబులంగలుగకవీంద్రకావ్యనామంబులతో వివరించెద. హరిస్తుతి. సంకులాలనృసింహాకవి. కవికర్ణరసాయనము.

శా॥ శ్రీరామావసుధాపయోధరము * *

End: పారిజాతము.

తే॥ రాజువీడెత్తిచనినతారకభటాళి, అంబరాభోగనిజశిబిరాచలమున
కాలుకొల్పినపావకజ్వాలలనగ, ప్రాచిగనుపట్టెనవసాంధ్యరాగసుచుల.
* * *

మాలిని॥ వికచకమలనేత్రా విస్ఫురన్నీలగాత్రా
వికటదనుజశిక్షా విశ్వలోకైకరక్షా
ప్రకటపరమహంసా బర్హిపింఛావతంసా
సకలదురితనాశా చారునీలాచలేశా.

Colophon:

గద్య॥ ఇది శ్రీమజ్జగన్నాథవరప్రసాదలబ్ధకవితాప్రాభవ గంగయామాత్యతనూభవసకలవిబుధవిధేయ పెదపాటి జగ్గననామధేయప్రణీతంబైనప్రబంధరత్నాకరంబునందు, రాజనీతియు, సేవకనీతియు * * ప్రభాతమారుతంబును, అరుణోదయంబును, ప్రభాతరాగోదయంబులన్నది తృతీయాశ్వాసము.

S. ప్రబంధరత్నాకరము. దీన నానాకవులుచేసినదేవతాస్తుతులు, సూర్యోదయాదివర్ణనములు మొదలగునవిగూర్పఁబడెను.

R. సంపూర్ణముగాదు. మూఁడాశ్వాసములుమాత్రమున్నవి. వ్రాఁతయందమయినది. తప్పులుగలవు. గ్రంథపాతముగలదు. శైథిల్యముంజూపట్టు.

This work is Prabandharatnākaramu by Pedapāṭi Jaggana, son of Gaṅgaya. This is an anthology containing verses extracted from the works of previous writers. This contains only three Āśvāsās and is incomplete.

190–193. ప్రబంధసారశిరోమణి.

PRABANDHASĀRAŚIRŌMAṆI.

M. 353; S—16×1⅜; L—147; ll.—5; G—2940.

Beginning:

ఉ॥ అంకముజేరి శైలతనయా స్తనదుగ్ధములాను వేళ బా
ల్యాంకవిచేష్టతుండమునవ్వలిచన్ గబలింపబోవనా
వంకకుచంబుగానకహివల్లభహారముగాంచులేమృణా
ళాంకురశంకనంటెడుగజాస్యునిగొల్తునభీష్టసిద్ధికిన్.

End:

ఉ॥ బంగరుకొమ్ముపూనియొకప్రౌఢరయంబుననీరుచల్లము
గ్ధాంగనయోర్ధ్వశక్తికిరణాప్తిగరంగెడుచంద్రకాంతపుం
శృంగముపూనిదానిగెలిచెన్ వెసనక్షయకాండలబ్ధిను
ప్పొంగరెరాజరత్నపరిపూర్ణబలంబుననెట్టివారలున్.

Colophon:

గద్య॥ సకలప్రబంధములలోఁగలిగినపద్యములుసారముగా సంగ్రహించివ్రాశిన ప్రబంధసారశిరోమణి.

S. ప్రబంధసారశిరోమణి. పూర్వప్రబంధములలోనిముద్దులొలుకుపద్దెంబులనేర్చి కూర్చిరచించినగ్రంథరాజంబు.

R. సంపూర్ణము. వ్రాఁతయొకవిధము. తప్పులులేవు. శైథిల్యముకలదు. గ్రంథ పాతమధికముగాలేదు.

191.	M.	354	16×1⅜	94	సమగ్రము.
192.	,,	358	15×1	75	,,
193.	,,	355		51	,,

R. 192. గ్రంథాంతమున నీక్రిందివిధముగానున్నది. "కళావతివ్రాసినప్రబంధ సారము."

ఈగ్రంథమునఁదుదిభాగమిట్లున్నది: "ఆకుమారునికి రాజేంద్రుఁడుజాత కరణనామకరణాన్నప్రాశనచౌలోపనయనాదిసత్కర్మాదులు గావించి సంతోషితాంతరంగుండై ఆభామాలలామతోఁగూడిరాజ్యముపాలిస్తూ,సుఖానసుండెను.

అవురా ! అచ్చుగయీాకథచదివిన, మచ్చికతావిన్నయట్టి మనుజులకెల్లన్
నిచ్చలుసీతారమణుం, డిచ్చునుకల్యాణచయములిమ్మహిలోనన్ ”

No. 192. Kalāvati is the scribe's name.

This work is Prabandhasāraśirōmaṇi of unknown authorship. This is an anthology containing fine verses from previous writers.

194–195. * ప్రభులింగలీల. (పిడుపర్తి సోమన.)

PRABHULIṄGALILA. (Piḍuparti Sōmana.)

194.	M.	270	16×1½	100	సమగ్రము.
195.	„	391	18½×1½	79	„

R. 194. ఈగ్రంథాంతముననిట్లుగలదు “శ్రీనుతువిభవసంవత్సరఆశ్వయుజశుద్ధ పంచమీాశుక్రవాసరనాఁడు గంగాధరదేవకొమారుడు అరుణాచలం వ్రాశినప్రభులింగలీలసంపూర్ణమాయను.”

No. 194. The scribe is Aruṇācala son of Gaṅgādhara Dēva. The Ms. is dated 29th October, 1508. A. D.

---

196. * బహుళాశ్వచరిత్రము. (దామెర్ల వెంకటనాయక.)

BAHULĀŚVACARITRAMU. (Dāmerla Veṅkaṭanāyaka.)

M.	232	16¼×1½	84	1–5 ఆ.	సమగ్రము.

---

197. బ్రహ్మోత్తరఖండము. (లింగనారాధ్య.)

BRAHMŌTTARAKHAṆḌAMU. (Liṅgaṇārādhya.)

M. 282; S—16½×1½; L—68; ll.—9–10; G—4080.

Beginning :—

శా॥ శ్రీకల్యాణముఖీనదీమణితటీసీమాలసద్దక్షిణా
శాకైలాసనగేంద్రకాంచనమణీసౌధాంతరానందకే

శ్రీకాంతామాలుఁడై నశంకరుఁడు కల్పించుఁగామదిన్ యిూప్సితో
శ్రీకల్యాణచిరాయురాగమకళా శ్రేణీవిలాసోన్నతుల్.

ఉ॥ సన్నిధిశ్రీమహేశ్వరు, * *
* * సం
పన్నిధిపాదపద్మఁడగుమన్కిదిధానగుచన్న మయ్యగా ?
ర్కిన్నిఖిలాంగముల్ * *

క॥ శ్రీమంత్రతంత్రములఁబ్రపి, తామహుకవితామహుండు తద్గుణస్మరమా
తామహునాత్మీయుప్రపి, తామహుసర్వగుణదేవతామహుదలఁతున్.
* * *

క॥ * * గతికిన్ శ్రీకాళహస్తిగౌరీపతికిన్.

తే॥ ఆపురాణరత్నమలరు రెండు, ఖండముల చేతనఖండమహిమ
నందునుత్తరఖండంబునందుమధురి, మంశుకద్విజరాజరాజసంభావితంబు.

End:

వనమయూరము॥ గంధగజదైత్యఘునగంధవహతేజా
కంధరసమానరుచికంధరవిభాగా
అంధకమహాసురమదాంధతమసార్కా
సింధువరతూణసురసింధుధవబాణా.

Colophon:

గద్య॥ ఇది శ్రీయనమదలవీరేశ్వరప్రసాదసంవర్ధితములంగువంశపవిత్రకౌండిన్యగోత్రపాత్రబసవనారాధ్యపౌత్రగురువనారాధ్యపుత్రలింగనారాధ్య ప్రణీతంబైన బ్రహ్మోత్తరఖండంబునందు సర్వంబును సమాప్తంబగు పంచమాశ్వాసమయ్యె.

S. బ్రహ్మోత్తరఖండము. 1–5 ఆశ్వాసములు. ఇయ్యది వేదవ్యాసవిరచిత బ్రహ్మపురాణోత్తరఖండంబునకుం దెనుంగుసేత.

R. సంపూర్ణము. వ్రాఁతచక్కనిది. తప్పులుగలవు. శైథిల్యములేదు. గ్రంథపాతముంగానరాదు. ఈగ్రంథమున 171 మొదలుకొని పుటసంఖ్యగానఁబడును. 270–వ నెం॥ గలపుస్తకపు శీర్షమునఁ జేర్పఁబడిన గ్రంథమియ్యదియ.

అచ్చటనీవుటసంఖ్యనిర్దేశింపఁబడఁటగానవనగును. విశేషములు దాహృతము నుండి తెలియునది.

This work is Brahmōttarakhaṇḍamu of five Āśvāsās by Liṅganārādhya of Kauṇḍinyagōtra, the son of Guruvanārādhya and grand son of Basavanārādhya. This is the Telugu rendering of Vyāsā's Brahmōttarakhaṇḍa.

198–201. * భాస్కరరామాయణము.

BHĀSKARARĀMĀYAṆAMU.

198.	M.	1	16×1 3/8	305	1–6 కాండములు.	సమగ్రము.
199.	,,	3	18½×1½	469	,,	,,
200.	,,	4	16½×1¾	243		యుద్ధకాండము సమగ్రము.
201.	,,	5	12½×1¾	170		అసమగ్రము.

199. ప్రతితుదినిట్లున్నది. "దళవాయి శేషాద్రిసిద్ధార్థినామసంవత్సర పుష్యశు॥ ౧౫ లు వెలటూరు అప్పయ్యచాత వ్రాయించిన భాస్కరరామాయణముషడ్కాండమున్ను సంపూర్ణము."

No. 199. The scribe is Vellatūru Appayya and the owner is Dalavoy Śēṣādri.

202–203. భక్తజనపారిజాతము.

(రాజగోపాలకవివాగ్గేయకారాగ్రణి.)

BHAKTAJANAPĀRIJĀTAMU.

(Rājagōpāla Kavi Vāggēyakārāgraṇi.)

M. 374; S—16¼×1¾; L—104; ll.—5; G—2080.

Beginning:

శా॥ శ్రీభూమీతనుజాతనూలతకునర్థిం బ్రాపుదాపై జగ
త్సౌభాగ్యప్రదమైనలక్షణమరుజ్జాతప్రకాండంబుల

క్ష్మీప్రభవ్యంబునునొసమస్తఫలదశ్రీరామకల్పద్రుమం
బాభోగస్థితిమీరధీరజనకీరాధారమాగావుతన్.

* * *

తే॥ ప్రేమసాక్షాత్కరించెశ్రీరామవిభుఁడు *

క॥ భక్తజనపారిజాతము, యుక్తులలరనంధ్రభాషనొనరించుటకా
సక్తుఁడవైతివిమేలను, రక్తినితద్భక్తయుననురహింభక్తిన్.

* * *

సీ॥ భూజగన్నుతగుంటూరిజనప్రదయాజ, యాజకత్వప్రశీతాజ్ఞితేజ

* * *

తే॥ రాజగోపాలకవిరాజరమ్యతేజ, * *

క॥ మీతండ్రియుతాతయుము, త్తాతయుతద్గురుఁడుధరణితనయేశ్వరుఁడై
ఖ్యాతిగకృతులొనరించిరు, దితమమతినొనర్పువారితెరగుననీవున్.

* * *

వ॥ మదీయ్యవంశంబభివర్ణించెద.

క॥ వెలనాఁటికీర్తికలమము, లిలనాటనెసంగుపేరునెనసినగుంటూ
రెలమినలమిబలిమికలిమి, చెలిమిన్నకునునికియనఁగచెలగుచుమెరయున్.

శా॥ ఆయూరంబుధులేమదీయులుపవిత్రాత్రేయగోత్రోద్భవ
శ్రీయూరంనివసింతురభ్యుదితకీర్తిస్ఫూర్తిసౌభాగ్యధీ

* * *

క॥ మునువారిలోపలికవుల్, ఘనవాదనవారిలోపలసితుఁడనిరిపె
ద్దనదీక్షితుంగనదీక్షితు, ఖనదీక్షితులదగుకీర్తిగలబుధచంద్రున్.

తే॥ * * యనగచెలుఁవొందుపెద్దనయజ్వనేత.

క॥ సమగారివిభవమునని, కృమగారియనంతమూర్తికలితుఁడతండ
కృమగారిన్సమగారిన్, రమదారింగనభరించిరహిచేసంతన్.

చ॥ హరిహరచర్యులన్ * *
దరధరధైర్యులన్బసువనప్రథితాహ్వయలింగనాథ్యులన్

ధరనలయక్కమాంబవలనన్ కృతులన్ గనియొప్పె పెద్దనా
ధ్వరి * *
* * *

తే॥ అలరబసువనయజ్వసింగాంబవలన, ఆత్మజులగ నెరామకృష్ణార్యులనగ
కృష్ణఘనురామచంద్రుశ్రీకృష్ణసూరి, * *

క॥ మతి తెన్నేటికృష్ణాహ్వాయు, కృతిజజగన్నాథతనయకృష్ణాసుధిరా
ట్సుతలచ్చమబరిణయమై, కృతితద్విధిసలిపెరామకృష్ణకవిభునిన్.

తే॥ ఆత్మజగోపాలకాంగనభారతి, తిమ్మమ్మకోడలైదీప్తిమెరయ
నవనియ్యసహానతననవనిసపత్ని, భవిత్రియైనిజ్జనవినుతిదొరయ.

తే॥ * * , రామకృష్ణబుధాధ్యక్షురమణిలక్ష్మి.
* * *

మహాస్రగ్ధర॥ క నెలక్ష్మీసాధ్వియందున్, * *
* * గోపాలధీరున్.
* * *

క॥ ఉరినరసింహార్యమణిశుభోత్తరుడనగన్
పరగుసతితిరుమలమ్మన్, పరిణయమైయతఁడుమెరసెబాంధవులలరన్.

మ॥ కుకవిస్తోమనిరాకరిష్ణుఁడగు నాగోపాలధీరుండు
* * శ్రీధన్యయాతిర్మలాం
బికయందున్ సుతులన్ గ నెన్ సుగుణశోభిన్ రామునిన్ సన్నగే
తకరున్ సర్వసుధీంద్రు వేంకటఘనున్ త్రయ్యాదివిద్యాఢ్యులన్.

తే॥ వారిలో రామసుకవి కాపూరికొండ, నార్యసుతయైచెలంగు వెంగాంబయందు
తిర్మలబుధార్యగుణధార్యధర్మధార్య, ధీసమృద్ధార్యగనిగుణాధికతగాంచె.
* * *

క॥ గురుసముగోపాలబుధే, శ్వరుసర్వసుధీందు నెన్న వాసుకికైనన్.
దర మేదర మేదర మే, దుర మేదర మేశ బాణతులవహియింపన్.

శా॥ * * * గో
పాలార్యాగ్రణివెంకటాగ్రణిసుధాపాథోధియొప్పున్ మహిన్.

End:

క॥ అనిపొగడికృష్ణపాదా, బ్జనలీనసమగ్రభక్తిపరవశుఁడగుచున్
మనమునరంజిలిసూతుఁడు, మొనసినమతిశౌనకాదిమునులకుననియెన్.

Colophon:

గద్య॥ ఇది చింతామణిమంత్రజపలబ్ధచతుష్షష్టి కలాకలాపాభిరామ గుంటూరి రామకృష్ణకవిసార్వభౌమనందన గోపాలవిద్వత్కవీంద్రతనయ వేదాదివిద్యామనీషావిశేషాభిరామ రాజగోపాలకవివాగ్గేయకారాగ్రణిప్రణీతంబైన భక్తజనపారిజాతంబనుమహాప్రబంధంబునందుచతుర్థాశ్వాసము.

S. భక్తజనపారిజాతము. ఇందుభాగవతులచరిత్రములువర్ణింపఁబడియె.

R. సంపూర్ణముగాదు. వ్రాఁతయందమయినది. తగ్గులుగలవు. శైథిల్యము స్వల్పము. గ్రంథపాతములేకపోలేదు. అయిదవయాశ్వాసముగొంతవఱకు మాత్రముగలదు. విశేషంబులకుదాహృతంబరయునది.

This work is Bhaktajanapārijātamu by Rājagōpāla, son of Gunṭūri Rāmakṛṣṇa. The author calls himself Vāggēyakārāgraṇi, the composer of poems and songs. It contains only a portion of the fifth Āśvāsa.

203. M. 263 $11\frac{1}{2}\times1\frac{1}{4}$ 134 అసమగ్రము.

204–205. భేతాళపంచవింశతి.

BHĒTĀLAPAÑCAVIMŚATI.

M. 229-a; S—$14\times1\frac{1}{2}$; L—28; ll.—6; G—672.

Beginning:

ఆ॥ విక్రమార్కవిభుఁడు... భేతాళుని, గట్టితెచ్చెననుచుకథలుచెప్ప
వినుచునుండునెట్టివిధమునతెచ్చె, నానతియ్యవలయునవనినాథా.

End:

క॥ శాపంబెవ్వరివలనను, ప్రాపించెనువానికనినభవునిరహస్య
వ్యాపారకథలుగుంభిత, రూపంబైపేఁడువినితరుణికిఁజెప్పెన్.

తే॥ అదిప్రకాశితమైననాయభవుఁడెరిఁగి, ఖచరుఁగనుఁగొనిభేతాళుగాశపించె
ఇతనిప్రశ్నకును త్తరంబిచ్చునపుడు, శాపమునుబాయుననిపల్కి జనియెనపుడు.

Colophon: Nil.

S. భేతాళపంచవింశతి. భేతాళుఁడు విక్రమార్కుని నిరువదియైదుప్రశ్నలనడు గును. వానికన్నిటికినివిక్రమార్కుఁడుతగుసమాధానములనిచ్చును. అనంత రమునీలకంఠునిశాపముచేబంధితుండగుభేతాళునకువిముక్తివచ్చును. పైరీతి యీగాథలనుబలీంద్రునకు నారదుఁడుచెప్పినట్లుగలదు.

R. సమగ్రము. వ్రాఁతరోఁత. తప్పులుగలవు. శైథిల్యగ్రంథపాతములులేవు. తుది నిట్లున్నది. "జయసంవత్సరం చైత్రశుద్ధవిదియాసౌమ్యవాసరమునమందిపాథె వెంకన్నకొమారుండు వెంగళయ్యవ్రాశినభేతాళపంచవింశతిసమాప్తం."

ఇందుఁదొలియాకుననిట్లున్నది. "విక్రమార్కచరిత్ర—౧౨౮ ఆకులు. భేతాళపంచవింశతి—౭౮ ఆకులు. రాధామాధవసంవాదము—౬౬ ఆకులు." వీని లోరాధామాధవసంవాదమిపుడిందుగానరాదు.

The author is not known. The work is based on the Sanskrit original of the same name.

205.	M.	227-a	12×1½	9	అసమగ్రము.

R. ఇందిగ్రంథమీయాకులలోగలదు. 3–9 ; 43, 44.

206–212. * మనుచరిత్రము. (అల్లసానిపెద్దన.)

MANUCARITRAMU. (Allasāni Peddana.)

206.	M.	180	19×1½	35	అసమగ్రము.
207.	,,	181	16×1½	35	,,
208.	,,	182	14½×1	53	,,
209.	,,	183	15½×1	48	,,
210.	,,	184	19×1½	38	,,
211.	,,	185	14½×1¼	25	,,
212.	,,	186	13½×1⅜	9	,,

R. 210. పత్రములుతాఱుమాఱుగనుతలక్రిందుగనున్నవి.

213–214. * మన్నారుదాసవిలాసము. (రంగాజమ్మ.)

MANNĀRUDĀSAVILĀSAMU. (Raṅgājamma.)

213.	M.	245	$19\times1\frac{1}{2}$	287	అసమగ్రము.
214.	,,	246	$17\times1\frac{1}{8}$	126	,,

R. 213. శిథిలము. గ్రంథాంతముస్వల్పముగాలుప్తము. ఇదిగ్రంథలిపినున్నది.

215. * మైరావణచరిత్రము. (మాడయ్య.)

MAIRĀVAṆACARITRAMU. (Māḍayya.)

M.	222	$19\times1\frac{5}{8}$	94	అసమగ్రము.

216–221. * రాఘవపాండవీయము. (పింగళిసూరన.)

RĀGHAVAPĀNḌAVĪYAMU. (Piṅgaḷi Sūrana.)

216.	M.	159	$20\times1\frac{3}{4}$	163	1–4 ఆ.	సటీకము.	సమగ్రము.
217.	,,	160	$19\times1\frac{1}{2}$	78	,,	,,	,,
218.	,,	161	$16\frac{1}{2}\times1\frac{1}{2}$	129	,,	,,	,,
219.	,,	162	$15\frac{1}{2}\times1\frac{1}{4}$	88	,,	,,	అసమగ్రము.
220.	,,	163	$17\times1\frac{1}{2}$	73	,,	,,	,,
221.	,,	164	$16\times1\frac{1}{4}$	55	,,	,,	,,

222–224. రాజగోపాలవిలాసము. (కాళయ.)

RĀJAGŌPĀLAVILĀSAMU. (Kāḷaya.)

M. 256 ; S—$18\times1\frac{1}{4}$; L—52 ; ll. 6 ; G—1300.

Beginning :

ఉ॥ శ్రీలలితాంగియు౯ధరయుఁజెంగటనేమెలగంగనున్నగో
పాలుఁడనన్నమాటకునపారధనంబులొసంగిరాజగో
పాలునిచేసెనీతఁడనిభావములోపలనుబ్బుశౌరిహే
రాళపుభాగ్యముల్ విజయరాఘవశౌరికినిచ్చుగావుత౯.

* * *

వ॥ ఒక్కనాఁడుమక్కువమీఱనంత * * విజయరాఘవవిలాసంబన
భవనరాజంబునందు.

* * *

సీ॥ శ్రీవత్సగోత్రుండుశ్రీకరపాకనా, టార్వేలబంధుజనాతిశాయి
కాళయమంత్రిపుంగవునకుగంగమాం, బకునుదయించుతపఃఫలంబు
రణరంగగంధవారణబిరుదాంకిత, స్వకులజశ్రీకంఠసచివమౌళి
పార్వతీపరిణయప్రముఖప్రబంధని, బంధధురంధరప్రౌఢఫణితి
తే॥ యైనచెంగల్వవేంకటయ్యయనురావి, నూతలతిరుమలయ్యతనూజకృష్ణ
మాంబయనుగన్ననిధిగాళహస్తిగిరిశ, కలితనిపుణోక్తిభారవికాళసుకవి.

* * *

ఉ॥ * * * అ
త్యంతబహూకృతుల్ సలుపునవ్విభువంశమునన్నుతించెదన్.

* * *

క॥ అందునొకకొందఱుదయం, బందిరివసుధాసుధాంశులతులితబాహా

* * *

ఉ॥ వారలలోనకృష్ణజనవల్లభుఁడెల్లరుమెచ్చనిచ్చలున్.

* * *

క॥ ఆకృష్ణధరావరునకు, * *
* * వి, వేకోత్తరుఁడయిసతిమ్మవిభుఁడుదయించెన్.

* * *

క॥ శ్రితజననిధికాతిమ్మ, క్షితితలనాథునకుధరకుశ్రీసతికెనయా
నతిచతురకుబయ్యాంబకు, వితరణకల్పకముచెవ్వవిభుఁడుదయించెన్.

* * *

ఉ॥ ఆచినచెవ్వయప్రభునకంచితకీర్తికిమూర్తిమాంబకున్
* * * వి,
ద్యాచతురాస్యుఁడచ్యుతధరాధిపుఁడాత్మజుఁడై జనించె.

* * *

క॥ ఆయచ్యుతభూభుజునకు, నాయతశుభకీర్తిమూర్తిమాంబకుజితరా
ధేయుఁడురఘునాథధరా, నాయకుఁడుదయించెనృపతినాయకమణియై.

* * *

తే॥ అట్టిమహిమలకునికిపట్టయినయట్టి, ఘనునకచ్యుతరఘునాథమనుజపతికి
గరిమమీఱఁగళావతికమలనయన, రాణగనుపట్టెపట్టంపురాణియగుచు.

* * *

చ॥ లలితపతివ్రతావ్రతకళావతియైనకళావతీసతీ
కులమణియుఃకామహీరమణకుంజరుఁడౌరఘునాథమేదినీ
తలబలవైరియుంగనిరుదారునియచ్యుతరామభద్రుదో
ర్బలజయభద్రుఁడౌవిజయరాఘవశౌరినిభాగ్యవైఖరిః.

క॥ వారలలోసగ్రజుఁడు, * *

* * *

మ॥ నిలువెల్లంగరుణారసంబుపలుకుల్ నీతిప్రచారోన్నతుల్
తలపుల్ ధర్మపుపుట్టినిండ్లునడకల్ దాక్షిణ్యసంకేతముల్
కలరేయచ్యుతరామభద్రధరణీకందర్పునింబోలగా
నిలలోభూతభవిష్యదద్యతనభూమీశుల్ విచారించినః.

* * *

సీ॥ శాలివాహనశకసంవత్సరములువే, యియునూరునేఁబదియేనువరుస
చనగశ్రీముఖనామసంవత్సరంబున, శ్రావణశుద్ధపక్షమునద్వాద
శినిసౌమ్యవాసరంబునదక్షిణద్వార, కనుకృష్ణతీర్థమందునియమమున
స్నానంబుగావించిసంకల్పపూర్వము, గానుషోడశమహాదానములను
తే॥ ఘనతమీఱకళావతీగర్భశుక్తి, మౌక్తికఫలంబురఘునాథమహిపసుతుఁడు
విజయరాఘవమేదినీవిభుఁడొసంగె, వేదవేదాంతవిదులైనవిప్రులకును.

* * *

వ॥ అభ్యుదయపరంపరాభివృద్ధిగానాయొనర్పంబూనినరాజగోపాలవిలాసంబను*
క॥ నారాయణదివ్యకథా, పారాయణతత్పరుండుపరతత్వకళా
పారీణుఁడుశౌనకముని, సారాచారునకుసూతసంయమికనియెః.

End:

క॥ హారాయితగుణగణప్రతి, హారాంకసభూపరూపహార్యనుహారా
* * , హారాంబికకీర్తిపూరహారివిహారా.

ఘనతరాజివినతరా......విరాజివైభవా
వినుతశాలిదశదిశాలివివిధశాలిభూధవా
జననురాగజలజరాగసదనురాగగౌరవా
పనితధామయువతిధామమహువిధామనోభవా.

సీ॥ వారాశివలయితభూరక్షణ...............

Colophon:

గద్య॥ ఇది శ్రీమత్కాళహస్తీశ్వరకరుణాకటాక్షలబ్ధసిద్ధసారస్వతః యచెంగల్వ వెంకటయ్యతనయ విజయరాఘవభూపప్రసాదాసాదిత వివిధరాజ చిహ్న చిహ్నితభాగధేయకాళయనామధేయప్రణీతంబైన రాజగోపాలవిలాసంబను మహాప్రబంధంబునందుపంచమాశ్వాసము.

S. రాజగోపాలవిలాసము. 1–5 ఆశ్వాసములు. ఇందు దక్షిణద్వారకాస్థల మాహాత్మ్యంబు వర్ణింపఁబడియె. ఇదే తంజావూరుజిల్లాలోని మన్నారుగుడి.

R. సంపూర్ణము. వ్రాఁతచక్కనిది. ఆఱవపత్రమునగభాగముమాత్రముగలదు. అదితక్క గ్రంథపాతముగన్పట్టదు. శైథిల్యముస్వల్పము. తప్పులుగలవు. విశేషముదాహృతభాగమువలనఁదెలియును.

This work describes the sanctity of Dakṣiṇa Dvāraka, called Mannārguḍi in the Tanjore District.

223. M. 257 16×1½ 50 ఆద్యంతములఁగొంతభాగములేదు.

224. ,, 398 18×1¼ 18 ఇందు విజయరాఘవుని వంశము మాత్రమువర్ణితము.

225–227. * రాజశేఖరచరిత్రము.

(మాదయ్యగారి మల్లన.)

RĀJAŚEKHARACARITRAMU. (Mādayyagāri Mallana.)

225. M. 208 16⅓×1½ 70 1–3 ఆ. సమగ్రము.

226.	M.	209	$16\times1\frac{3}{8}$	51	,,	సమగ్రము.
227.	,,	210	$16\frac{1}{2}\times1\frac{1}{2}$	32		అసమగ్రము.

228. * రాధామాధవసంవాదము. (వెంకటపతి.)

RĀDHĀMĀDHAVASAMVĀDAMU. (Veṅkaṭapati.)

M.	380	$14\frac{1}{2}\times1\frac{1}{4}$	65	సమగ్రము.

ప్రతిలేఖకుఁడు "వెంగళయ్యపుస్తకం" అని వ్రాసియున్నాఁడు.

The owner's name is Veṅgaḷayya.

229–231. * రామస్తవరాజము. (మల్లయామాత్యుఁడు.)

RĀMASTAVARĀJAMU. (Mallayāmātya.)

229.	M.	299	$16\times1\frac{1}{2}$	50	1–4	సమగ్రము.
230.	,,	300	$18\times1\frac{1}{4}$	53	1–3	అసమగ్రము.
231.	,,	301	$15\times1\frac{1}{2}$	60	,,	,,

R. 230. ఈప్రతివిలేఖరివ్రాఁత. "క్రోధనసంవత్సరంకార్తీకమాసం, శ్రీరామస్తవరాజము...ల్లి వెంకటపతయ్యకుమారుడుకుప్పయ్యమాత్యకప్రకారంవ్రాశిన పుస్తకంఆయనది."

232. * రామాభ్యుదయము. (రామభద్రుఁడు.)

RĀMĀBHYUDAYAMU. (Rāmabhadruḍu.)

M.	298	$17\frac{1}{2}\times1\frac{1}{2}$	111	అసమగ్రము.

233–234. * రుక్మాంగదచరిత్రము. (ప్రౌఢకవిమల్లన.)

RUKMĀṄGADACARITRAMU. (Prauḍhakavi Mallana.)

233.	M.	196	$12\frac{1}{2}\times1\frac{1}{4}$	153	1–5 ఆ.	అసమగ్రము.
234.	,,	197	14×1	234		,,

235–236. * వరాహపురాణము.

(నందిమల్లయ్య, ఘంటసింగయ్య.)

VARĀHAPURĀṆAMU.

(Nandi Mallaya and Ghanta Siṅgaya.)

235.	M.	268	16×1½	240		సమగ్రము.
236.	,,	269	19×1⅝	38	1–3 ఆ.	అసమగ్రము.

237–246. * వసుచరిత్రము. (భట్టుమూర్తి.)

VASUCARITRAMU. (Bhaṭṭumūrti.)

237.	M.	170	19½×1½	127	1–6 ఆ.	సమగ్రము.
238.	,,	171	12¾×1¼	192	,,	,,
239.	,,	172	14×1⅜	139	,,	,,
240.	,,	173	14½×1¼	120	,,	,,
241.	,,	174	15×1¼	123	,,	,,
242.	,,	175	19×1½	65	,,	,,
243.	,,	176	16×1¼	121	,,	,,
244.	,,	177	13×1⅜	106	1–5 ఆ.	అసమగ్రము.
245.	,,	178	15½×1¼	112	,,	,,
246.	,,	179	17½×1	40	,,	,,

R. 240. ఈప్రతిచివరనిట్లుగలదు. "వికారిసంవ్వత్సరం ఆషాఢబహుళ ౮ శుక్రవారంవరకు అనుగొండ వెంకటాద్రికొమరుండురంగప్పప్రతిలోవున్నప్రకారం వ్రాశినవసుచరిత్ర."

243. ప్రతితుదినిట్లున్నది. "నళసంవ్వత్సరం ఆషాఢశుద్ధ ౧౦ ఆదివారంనాడు వుపాధ్యాయులవెంకటపతివ్రాశినవసుచరిత్రంసంపూర్ణం."

No. 240. The date of transcription is 1st July, 1659. A. D.
No. 243. The date of transcription is 11th June, 1676. A. D.

247–248. వాల్మీకిచరిత్రము. (రఘునాథనాయక.)

VĀLMĪKICARITRAMU. (Raghunātha Nāyaka.)

M. 225 ; S—16¼×1¼ ; L—76 ; ll.—5 ; G—1520.

Beginning :

శా॥ శ్రీవై దేహియురోజపూర్ణకలశీశృంగంబులంబల్లవ
శ్రీవిన్యాసముజూపుహస్తములచేఁబ్రేమంబ్రకామంబుగా
శ్రీవిద్యల్ నతకోటికిచ్చునలరాజీవాక్షుఁడిక్ష్వాకువం
శావిఖ్యాతమహార్ఘరత్నముమదియ్యాభీష్టముల్ సేయుతన్.

* * *

చ॥ తెనుఁగు తెఱుంగుసంస్కృతముతీరునుగానియవప్రయోగముల్
వెనచినకబ్బముల్ సభలపెద్దరికంబుగ తెచ్చిపెద్దలన్
వినుమనవారునేరుపునవింతలువింటిమిలెండటంచున
వ్విననుతియంచునెంచుగుకవిప్రకరంబులమెచ్చునర్హమే.

తే॥ యతియుబ్రాసంబుదప్పనియంతమాత్ర
మునకెతముదాముమదిమెచ్చుకొనెడివారిఁ
బాటిసేతురెరసపరిపాటితేట
మాటలగవిత్వము ఘటించుమేటికవులు.

క॥ చెప్పగవలెకప్పురములు, గుప్పలుగాబోసినట్లుగుంకుమపైపై
గుప్పినక్రియవిరివోవుటము, విప్పినగతిఘుమ్మనంగవిత్వముసభలన్.

* * *

వ॥ అని యిష్టదేవతాభివాదనంబునుంబురాతనాధునాతనసుకవిగుణానుమోదనం
బునుంగుకవిదురహంకృతిభేదనంబునుంగావించి యొక్కకావ్యంబునవ్యార్థచమ
త్కారభవ్యంబునుసకలవిద్వత్కవిశ్రావ్యంబునుంగాఁజేయనూహించియున్న
చోనొక్కనాడు.

* * *

తే॥ * * * నేనునినుబ్రోతుననిచాలనిలిచె మ్రోల,

క॥ నిలిచిననేనునునంగము, బులకింపుచునుండ నాత్మబొంగుచునతనిఁ
గలలోన నెకనుగొనినా, కులదైవంబైనయల్లరఘుపతియుంచుఁ.

* * *

తే॥ మందహాసాంచితముఖారవిందుఁడగుచు, వత్సరమ్మనివత్సలత్వమునబలికె.

* * *

ఉ॥ * * * వా

ల్మీకిచరిత్రమున్నొడువు మెచ్చుగనీవిపుడచ్యుతాత్మజా.

క॥ పావనరమణీయంబగు, నావాల్మీకులచరిత్రమదికృతిసేయఁ
శీవిమెఱయునీపుణ్య, ప్రావీణ్యములచ్యుతేంద్రురఘునాథనృపా.

క॥ అనియానతిచ్చిచనమే, ల్కనియేనింతటియనంతకరుణాఢ్యుఁడవే
యనియారఘువల్లభునిఁ, వినుతించిప్రభాతవేళవేడుకమెరయఁ.

వ॥ కొలువుకూటంబునకేతెంచికవిబుధోత్తములకుంజెప్పిన * *
నేనునవ్వాల్మీకిచరిత్రంబు సేయసమకట్టి.

* * *

క॥ * * * రఘువీరునకుఁ.

వ॥ సమర్పితంబుగానాయొనర్పంబూనిన వాల్మీకిచరిత్రంబను మహాప్రబంధరత్నం
బునకుఁగథాసూత్రంబెట్టెదనిన.

క॥ శ్రీవరచరణాంభోజర, జోవాసితమగుచునలరుసుకృతినికరసం
జీవనముపావనముబద, రీవనమువిముక్తిసుందరీయావనమై.

End :

క॥ శ్రీకరమైతగునవ్వా, ల్మీకిచరిత్రంబుభక్తిమెరయఁగనెపుడుం
జేకొనిచదివినవినినం, జేకురువారలకభీష్టచిరశోభనముల్.

శా॥ శ్రీరంగధ్వజమధ్యవీథ్యమరరాజీకోటికోటీరకో
టీరత్నవ్రజనూత్నకాంతినివహాటీకాంఘ్రిపంకేరుహా
క్షీరోదన్వదగారగావ్యంబుగానొనరింపు
మనియానతిచ్చిచనియెనంతనవ్వాల్మీకిమహామునియు ?

Colophon :

గద్య॥ ఇదిశ్రీరామచంద్రసాంద్ర కరుణాకటాక్షలబ్ధసిద్ధసారస్వతవిశేషనిరర్గళవా

గ్వైభవశేష సరససాహిత్యకళాభోజ సత్యసంభాషితముఖాంభోజ సకలసామ్రాజ్యధౌరేయసిత్యవితీర్ణధారారాధేయ నిరతావారితాన్నసత్రసంతోషిత పంచాశత్సహస్రభూసుర బహువారావర్తితమహాదానవైభవానర్తితకీర్తిభాసురనిజనామాంకితాకళంకవస్తుసమగ్రబహుళాగ్రహారభూషితచోరధరామండల నిఖిలభోగవిభవవినిర్జితాఖండల సాధితసముద్రాంతరద్వీప పరనృపాలసంస్తుతప్రతాప నేపాళభూపాలస్థాపనాచార్య కర్ణాటరాజపూజనీయధౌరంధర్య రామసేతుశ్రీరంగవిజయరాఘవపురకుంభఘోణాదిదివ్యస్థలప్రతిష్ఠాపితరామభద్ర సర్వజనసంభావితగాంభీర్యముద్రావినిర్జితసముద్ర సదాశ్రితభరణదీక్షాదక్ష దక్షిణసింహాసనాధ్యక్ష రాజాధిరాజసన్నుతాసాధారణశౌర్య దిగంతప్రసిద్ధతరౌదార్య సుజ్ఞానజనక సతతసంసేవితజనక పోషితవిద్వత్కవియూథ భువనశోభితగుణసనాథ బలవత్పరిపంథిగృహీత సామంతమహీకాంత విమోచనశ్లాఘనీయబాహాబల మూర్తిమాంబాగర్భశుక్తిముక్తాఫల చినచెవ్వయాచ్యుతనృపాలపుత్ర సజ్జనస్తోత్రపాత్ర రూపరేఖావిజితకుసుమసాయక సకలధర్మసంధాసందాయక రఘునాథనాయకప్రణీతంబైన వాల్మీకిచరిత్రంబను మహాప్రబంధంబునందుద్వితీయాశ్వాసము.

S. వాల్మీకిచరిత్రము.

R. అసమగ్రము. వ్రాఁతచక్కనిదే. తప్పులుగలవు. శైథిల్యముగలదు. గ్రంథపాతముంజూపట్టెడి. గ్రంథాంతమున స్వల్పభాగముమాత్రమేనష్టమనితోఁచెడిని. ఈ colophon-ను ద్వితీయాశ్వాసముతుదియది.

This work is Vālmīkicaritramu from the pen of Raghunātha Nāyak, the famous ruler of Tanjore. (1614-33. A.D.) This contains very fine poetry.

248. M. 455-a 12×1¼ 12 అసమగ్రము.

---

249. * వాసిష్ఠరామాయణము. (సింగనార్యుఁడు.)

VĀSIṢṬHARĀMĀYAṆAMU. (Singanārya.)

M. 24 17×1½ 524 1-3 ఆ. అసమగ్రము.

---

250. * విక్రమార్కచరిత్రము. (జక్కన.)

VIKRAMĀRKACARITRAMU. (Zakkana.)

M. 229 $14 \times 1\frac{1}{2}$ 126 1-5 అ. సమగ్రము.

251–255. * విజయవిలాసము. (చేమకూర వెంకటకవి.)

VIJAYAVILĀSAMU. (Cemakūra Veṅkaṭa Kavi.)

251.	M.	250	16×1	146	అసమగ్రము.
252.	,,	251	$15\frac{1}{2} \times 1$	130	,,
253.	,,	252	$16 \times 1\frac{3}{8}$	68	,,
254.	,,	253	$18\frac{1}{4} \times 1\frac{1}{4}$	34	సమగ్రము.
255.	,,	288	19×1	51	అసమగ్రము.

R. 250. ఈప్రతిమొదట "శత్రుసంహార వెంకటాచలవిహార" అనుసంబోధనతోఁ గొన్ని పద్యములువ్రాయఁబడియున్నవి ".

---

256. విప్రనారాయణచరిత్రము. (వెంకటకవి.)

VIPRANĀRĀYAṆACARITRAMU. (Veṅkaṭa Kavi.)

M. 226 ; S—$16 \times 1\frac{1}{2}$; L—71 ; ll.—4—8. G—400.

Beginning :

శా॥ శ్రీరంగంబున శేషశాయియగుచున్ శ్రీరంగనాచ్చారుతో
కారుణ్యాకరమూర్తియై చెలగిలోకంబెల్లరక్షింపఁగా
వేరీమధ్యనివాసుఁడై బరగునావిశ్వేశురం గేశ్వరుణ్
సారస్ఫూర్తిదలంతునన్నుకృపచేచాలన్ విలోకింపఁగన్.

* * *

క॥ ఒప్పులుగలిగినమెచ్చక, తప్పులుగలమెడలు వెదకితగనిందులకే
చొప్పనియడుగుచునుండెదు, మొప్పెలెపోకుకవులనగముల్లోకములన్.

వ॥ అని యిష్టదేవతాప్రార్థనంబును సుకవివందనంబునుగుకవినిరాకరణంబొనరించియొక్కపుణ్యదివసంబునశుభముహూర్తంబునవిప్రనారాయణచరిత్రంబు పద్యకావ్యంబుచేయఁగోరియున్నసమయంబున.

* * *

తే॥ ననుకృపఁబ్రోచుదయచేతనాదుచూడ్కి
కెదుటసన్నిధిచేసెరంగేశ్వరుండు.

వ॥ ఏనునుముకుళితకరకమలుండనై యిట్లనివినుతించితి.

* * *

వ॥ అనియివ్విధంబునవినుతియొనర్చుసమయంబుననిఖిలలోకాధీశ్వరుండగురంగేశ్వరుండుపరమకారుణ్యమూర్తియగుచు నిట్లనియానతిచ్చె నీవురచియించు విప్రణారాయణచరిత్రంబునకు ననుగృతిస్వామిగాసంఘటింపుమని యానతిచ్చి యద్దేవుండంతర్ధానంబునొందిననేనును పులకాంకితదేహుండనై మేలుకాంచిపరమప్రీతుండనై యింతకంటెనుభాగ్యంబుగలదేయనినిశ్చయించి యిట్లంటి. షష్ఠ్యంతాలు.

* * *

క॥ * * * క
స్తురిరంగేశునకుదురితదూరునకెపుడున్.

వ॥ అంకితంబుగానాయొనర్పంబూనిన విప్రనారాయణచరిత్రంబునకు కథాక్రమం బెట్టిదనిన.

* * *

End:

వ॥ సకలదివిజసేవితుండై పుండరీకాక్షుడంతర్ధానంబునొందెనప్పుడు సకలజనంబులునువిస్మితాశ్చర్యమానసులైరనిచెప్పి మఱియు సురమునీంద్రులకు రుద్రుండిట్లనియె.

ఉ॥ పాయనిభక్తితోఁబరమభాగవతుండననొప్పువిప్రనా
రాయణుచర్యవ్రాసినతిరంబుగవిన్నలిఖించినన్ సదా
శ్రీయునుకీర్తియున్ శుభముచిన్మయతత్త్వవివేకబుద్ధిదీ
ర్ఘాయువుపుత్రమిత్రసుఖమంచుదురెల్లజనంబునిచ్చలున్.

Colophon :

గద్య॥ ఇది శ్రీశంకరనారాయణకరుణాకటాక్షవీక్షణాలంకార పిడుగుమల్లనార్య తనూభవ అతులితరసకవితాదర ఆదినారాయణసోదర విబుధజనవిధేయ వెంకటనామధేయప్రణీతంబైన విప్రనారాయణచరిత్రంబందు ద్వితీయాశ్వాసము.

S. విప్రనారాయణచరిత్రము.

R. అసమగ్రము. వ్రాఁతమంచిది. తప్పులుగలవు. శైథిల్యముగానయ్యెడి. గ్రంథపాతముగన్పట్టు. మూఁడవయాశ్వాసముతుదినుండదగినదిస్వల్పము. (Colo) మాత్రమేయనితోఁచెడి. పైనద్వితీయాశ్వాసపు (Col) నుచూపఁబడెను.

This work is Vipranārāyaṇacaritramu of Piḍugu Veṅkaṭa Kavi, son of Mallanārya and brother of Ādinārāyaṇa. Only the Colophon of the third Āśvāsa is not to be found. The Colophon is from the 2nd Āśvāsa.

257. * వీరభద్రవిజయము. (పోతన.)

VIRABHADRAVIJAYAMU. (Pōtana.)

M. 318 16×1½ 158 1–4 ఆ. సమగ్రము.

258. వెంకటాచలవిలాసము.

VEṄKAṬĀCALAVILĀSAMU.

M. 264 ; S—19×2 ; L—20 ; ll. 5 ; G—400.

Beginning :

రావలయుననుడు.

సీ॥ చల్లనిపన్నీటజలకంబుదీరిచి, చెంగావిపావడజిగిబెడంగు
వెలికిగ్రమ్మగజిల్గువెలిపట్టుకటిగట్టి, కప్పురమ్మునఁదిలకమ్ముదిద్ది
కమ్మనితావులుకడలంటకొప్పున, మందారకుసుమదామములుచెరివి
తనువుపంకజగంధమునుబూయుజవ్వాది, తావియునొండొంటిద్రస్తరింప
తే॥ నొప్పుకాటుకరేఖనుగ్గప్పువిప్పు, రెప్పలకుగొంతజిలిబిలిరేకగూర్ప
వెన్నెలలపంటయాహారవితతిగబ్బి, గుబ్బచన్నులపైచెన్నుగులుకరింప.

End:

సీ॥ మును పెల్లదీనిపై మునులందరము రమా, పతిమతిగురించి తపంబు సల్ప
నాకాశభారతియు చటప్రసన్నయై, హితభావణములమాకిట్టులనియె
వినఁ డింపుమునులార విష్ణుసాక్షాత్కార, మతిదుర్లభంబు ప్రయాససాధ్య
మటగాన యవనిపై ఘటికాచలముగల, దందుపై ప్రత్యక్షమగును శౌరి
తే॥ కృతయుగమ్మునన సప్తర్షులతులకీర్తు, లందుతపమున హరిగాంతురట్టి మొదలఁ
గందురు ముకుందునందులకరుగుఁడనిన, నాటగో లెనువచ్చియున్నారమిచట.

Colophon: Nil.

S. వెంకటాచలవిలాసము. సప్తర్షులు తపంబుగావించుటయునటకు దేవేంద్రుఁడు రంభనుబంపుటయు నాపెకుఁ దపోభంగంబు శక్యంబుగాక వెడలుటయునంత నాకాశవాణి మునీశ్వరులతో మీరు ఘటికాచలంబునకరుగుఁడ ద్దానభగవంతుండు మీకుఁ బ్రత్యక్షుఁడుగాకలఁడనియెను. అప్పుడు మునీశ్వరులటనుండి కదలి ఘటికాచలంబునకువచ్చి తపంబు చేయుట వర్ణితము.

R. అసమగ్రము. వ్రాఁతమంచిది. తప్పులు లేవు. శైథిల్యము కొద్ది. గ్రంథపాతము మెండు. కవినామము తెలియదు. ఆద్యంతములు లేవు.

This work is Veṅkaṭācalavilāsamu. But the name of the work and the author are not to be found herein. The Ms. is incomplete.

---

259. శబరనాథతపోభంగము.

ŚABARANĀTHATAPŌBHAṄGAMU.

M. 315; S—12×1¼; L—13; ll.—5, 6; G. 195.

Beginning:

క॥ శ్రీజనకనందనావ, క్షోజప్రవిలిప్తమసృణఘసృణక్షోద
భ్రాజితబాహాభ్యంతర, రాజనయకలాకలాపరఘుకులదీపా.
వ॥ అవధరింపుమప్పర్వతుండమ్మునులకిట్లని యెనవ్విధంబున శబరనాథుండు.
క॥ బాలునిలీలఁ మత్తుని, బోలెన్ నిరతంబు బుద్ధివోడమకయతఁడు
ద్వేలాత్మానందస్థిర, శీలుండై ఘోరతపము సేయుచునుండెన్,

End:

క॥ మందమరుదిందుమాధవ, కందర్పాదులునుతోడుగానిడికొనిసం
క్రందనకదలెదమదె, మందాకినిదాఁటినేఁడుమహిమండలికిన్.

Colophon: Nil.

S. శబరనాథతపోభంగము. శబరనాథుండనునాతఁడుతమసానదియొడ్డుననుగ్రం
బగుతపంబాచరింపనాతనితపోశ్శికిలోకంబులెల్లనడల, దేవేంద్రుండామునివర్యు
తపంబునకువిఘ్నంబుకల్పింప రంభోర్వశులపంపుటవఱకు నిద్దానప్రతిపాదింపఁ
బడును.

R. అసమగ్రము. వ్రాఁతచక్కనిది. తప్పులుగలవు. గ్రంథపాతముంగలదు. శైథి
ల్యముంజూపట్టు. గ్రంథకర్తృనామంబులనిర్దిష్టంబులు. ప్రతిపాద్యము
ననుసరించిగ్రంథనామముకల్పింపఁబడెను. ఈగ్రంథమువ్రాసినపిమ్మటమఱియు
రంగధామునిమీఁదచెప్పఁబడినపద్యములొకపత్రమునవ్రాయఁబడియున్నవి.

అటుపిమ్మట "వెంకటనగాధ్యక్షా" "వెంకటశైలనాయకా" యనుసం
బోధనలుగలపద్యములుమూఁడుపత్రములఁగాననయ్యెడి. ఈగ్రంథనామములు
గానివానివ్రాసినయాతనిపేరుగానిగానరాకుండుటచేతను, అవిస్వల్పములగుటచే
తనువిశేషముగావానిగూర్చివ్రాయలేదు.

This work is Śabaranāthatapōbhaṅgamu as inferred from the subject-matter. The name of the author is not to be found. The story of how the ever-jealous Indra spoiled the penance of Śabaranātha by tempting him with Rambhā and Ūrvśī is described here.

260–263. * శివయోగసారము. (ఉత్తరభాగము.)

(గణపతిదేవ.)

ŚIVAYŌGASĀRAMU. (II-Part.) (Gaṇapatidèva.)

260.	M.	302	$16\frac{1}{2}\times1\frac{1}{2}$	131	సమగ్రము.
261.	,,	303	$16\frac{1}{4}\times1\frac{1}{4}$	81	,,
262.	,,	303-a	$19\times1\frac{1}{2}$	88	,,
263.	,,	304	$16\frac{3}{4}\times1\frac{1}{4}$	80	,,

R. గ్రంథాలయపట్టికయందు నెం 261 రు గలగ్రంథములు రెండుకలవు. అవి
పైనకనుపరుపబడినవి.

This work is the second part of Śivayōgasāramu of fo
Āśvāsās by Gaṇapatidēva, who says that his sources are th
several Śaivayōga Śāstras.

---

264. శుకసప్తతి.

ŚUKASAPTATI.

M. 367; S—16×1½ L—80; ll.—7; G—2240.

Beginning:

క॥ అనిసప్రభావతియిదిగా, దనవచ్చు నెపురుషు లెంతదార్ఢ్యులువారిం
కనుగొనగతరముగాదని, యినుఁడుదయింపంగపడకయింటికినరిగెన్.

క॥ అంతక్రమంబుననలిసీ, కాంతుండపరాబ్ధిమునుఁగఁగాపుణ్యాజనా
త్యంతవంతినరుణపాపం, బంతయు వెడలెననతిమిరమమరెన్దశమై.

చ॥ అనుపమశీలయప్పుడశితావరణాంబరదీప్తిగుప్తమై
తనులతమబ్బులోగెరలుతళ్కులమించుకలంచదూరదో
డ్కొనిచను దేరవచ్చునవికోమటికోడలికొమ్మజూచియి
ట్లనుశుకముత్పలాశముఖశాంచలవంచకచంచుచుంచువై.

End:

క॥ ఇదిత్రోక్కినజనవచ్చుక్, మదిదలచినచోటికభ్రమార్గంబునన
మ్మదవతిగలసెదుపోపొ, మ్మొదనందియమెడలిరాత్రియేగుమటన్నన్.

మ॥ భృగుఁడారేయితదౌషధాప్తిమహితాంఘ్రిద్వంద్వుఁడైపోయియు
భ్రగతిన్ తద్గృహసీమడిగ్గిమరుబాబాబోలునాబాలతో
నగణేయాధృతిగూడిగ్రమ్మరియుతండాకై వడిన్ రేలుత
న్మృగనేత్రామణిపొందుజెందునధికప్రీతాంతరంగంబునన్.

క॥ అమ్మూలికపైదానివి,ధమ్ములువ్రాసినపసిండితగడునపాదివిప్రా
ణమ్మువలెదాచికొనిమరి, నెమ్మెయికర్జములదానినేమరకుండెన్.

Colophon : Nil.

S. శుకసప్తతి. శుకముడెబ్బదికథలను జెప్పను.

R. అసమగ్రము. వ్రాఁతయొకతీరు. తప్పులుగలవు. శైథిల్యముమిక్కుటము. గ్రంథపాతములుకలవు. ఇందు 19 కథలుగలవు. కవి తెలియదు.

This contains only 19 stories. The name of the author is not mentioned.

265–269. * శృంగారనైషధము. (శ్రీనాథుఁడు.)

ŚṚṄGĀRANAIṢADHAMU. (Śrīnātha.)

265.	M.	72-a	$16\frac{1}{2}\times1\frac{3}{8}$	6		అసమగ్రము.
266.	,,	213	$19\frac{1}{2}\times1\frac{3}{8}$	119	1–8 ఆ.	సమగ్రము.
267.	,,	214	$19\times1\frac{1}{2}$	112	,,	,,
268.	,,	216	$15\times1\frac{1}{4}$	185		అసమగ్రము.
269.	,,	217	$15\frac{1}{2}\times1\frac{3}{8}$	34		,,

R. 265. కొన్ని పద్యములుమాత్రము. దీనియనంతరమీప్రతియందు 6 వ పత్రమున అమరము నానార్థవర్గుగన్పట్టెడి.

270–271. శ్రీ కృష్ణవిలాసము. (వెంకనార్యుఁడు.)

ŚRĪKṚṢṆAVILĀSAMU. (Veṅkanārya.)

M. 261 ; S—$14\times1\frac{1}{2}$; L—141 ; ll.—6 ; G—3384.

Beginning :

శా॥ శ్రీరమ్యంబగుదివ్యవక్షమునరాజీవాక్షినర్మేలుమం
గారామామణిఁగామనియ్యకఖనిన్గారామునందాల్చిభ
క్తారామోన్నతిశేషశైలశిఖరాగ్రానర్ఘ్యమాణిక్యగే
హారూఢస్థితిఁబొల్చువెంకటనగాధ్యక్షుంబ్రశంసించెదన్.

* * *

వ॥ అని యిట్లభీష్టదేవతాజననమస్కరణంబునుసుకవిజన పురస్సరణంబునుగుక
విజనతిరస్కరణంబునుగావించి * * ప్రబంధనాయికా
రత్నంబునకుతగిననాయకరత్నంబేమహానుభావుండనినిజభావంబునదలంచుచు
నుండుసమయంబున.

* * *

తే॥ మచ్చకంటియుమచ్చయుమణియుగల్గు, పేరురమువాఁడుజిగిగప్పుమీరువాఁడు
శంఖచక్రాదికచతుర్భుజములవాఁడు, ధన్యుఁడొక్కఁడుకలనుప్రత్యక్షమయ్యె.

* * *

శా॥ అశ్రాంతోజ్వలవాగ్విలాసమునఁజేయంబూనియున్నట్టియీ
నీశ్రీకృష్ణవిలాసకావ్యమునకున్ నేనేతనై యీభువిన్
విశ్రాంతస్థితిబర్వనీకృతిజగద్విఖ్యాతమై శాశ్వతం
బై శ్రీమీరుదువీవుసౌఖ్యములతోనారోగ్యభాగ్యంబులన్.

* * *

ఉ॥ పొందుగనాదుసన్నిధికిపోలురివోబనమంత్రిపుత్రుగో
విందకవీంద్రుమత్సఖునివేడ్కదలిర్పఁగజేరఁబిల్చితా
నందముగానిశింగనినయాకలదెల్పినయాలకించియా
నందముమీరనాసుకవినాయకుఁడిట్లనియెన్మృదూక్తులన్.

* * *

తే॥ అనుచునానతిచ్చియామహామహుఁడిట్టి, కావ్యకృతికితోడుగామెలంగ
కబ్బమేనుచేయకడఁగిమద్వంశక్ర, మంబువిస్తరింతుమహితమతిని.
సీ॥ * * * , దళితమానావమానిమౌద్గల్యమౌని.

* * *

ఉ॥ ఆమునిరాజగోత్రముననంబుజనాభపదారవిందసే
వామహనీయమానసుఁడు * * లక్ష్మయమంత్రిజనించెపూజ్యుఁడై.
తే॥ * * * , అతనిభామభాగీరథియతిశయిల్లు.
చ॥ అతనికినావధూమణికినాశ్రితరక్షణవీక్షణాన్వితుల్
సుతులుదయించిరి, * * *

తే॥ యెల్లమంత్రియనఁగరామకృష్ణమంత్రి
యనఁగగోపాలఘనుఁడననళఘురయ్య
యనఁగనలువురుసత్పుత్రులు * *

ఉ॥ వారలలోనభోగసురవల్లభుఁడెల్లనమంత్రిమీరె.

* * * *

తే॥ * * * , అలరునామంత్రిమణికొమ్మయళఘురమ్మ.

* * *

క॥ ఆయల్లమంత్రిమణికిని, నాయళఘూంబికకునిరుపురాత్మజతిలకుల్.

* * *

క॥ ధీరులురంగపవెంకట, నారాయణులనెడుభవ్యనామాంకములన్.

* * *

క॥ ఆమంత్రులయిరువురలో, నామంత్రితకీర్తివిభవుఁడై మీరెనురం
గామాత్యమౌళి, * *

క॥ అతనికిమొదలికులాంగన, చతురదయాస్వాంతపరమసాధ్వీమణిసం
తతపాతివ్రత్యభవా, యతకీర్తికదంబవెంకటాంబదనర్చెన్.

క॥ ఆవెంకటాంబకనియెను, భూవినుతసుకీర్తియుతులపుణ్యులసుతులన్
శ్రీవెంకటేశధీరుని, ధీవిజితసురేంద్రమంత్రితిమ్మనమంత్రిన్.

తే॥ అతనిరెండవకులకాంతసతినితాంత, వరదయామతిచుట్టలసురభియనగ
నర్థిజనములబంధులనరసిబ్రోచు, భవ్యగుణపేటియోబమాంబావధూటి.

క॥ ఆమానినీమతల్లికి, నేముదయించితిమి

* * *

తే॥ నాదుతమ్ముఁడునారాయణాఖ్యుఁడేను, వెంకటేశ్వరుపేరనువెలయువాఁడ.

* * *

వ॥ * * * , కథాక్రమంబెట్టిదనిన.

చ॥ అనఘులుశౌనకాదికసమస్తమునీంద్రులుసర్వలోకపా
వనమగునైమిశాఖ్యవనవాటమునన్ తగుయజ్ఞవాటిలో
గనుఁగొనిసూతునింగమలనాభుఁడువిష్ణుఁడుకృష్ణరూపియై
దనరినవాటివింతలువినన్ ......వివరింపవేయనన్.

End:

వ॥ * * * సకలలోకరక్షణంబు సేయుచుద్వారకామహా పట్టణాధిరాజంబుననిత్యసుఖంబుననుండెనని శ్రీకృష్ణచరిత్రంబునవిస్తరంబుగా సూతుండుదెలిపినవిని శౌనకాదిమునులానందించుచు కథకునిబొగడుచుండు టయును.

* * *

Colophon:

గద్య॥ ఇదిశ్రీమద్వేంకటేశ్వర శాశ్వతకరుణాకటాక్షవీక్షణసంలబ్ధలబ్ధవర్ణ తాచరిత్రసుకవిజనమిత్ర భాస్వరాశ్వలాయనసూత్రపాత్రమహనీయ మౌద్గల్యగోత్ర చల్లాపల్లి సత్కులపవిత్ర రంగనామాత్యపుత్రసకలజనవినుతచర్య వెంకనార్య ప్రణీతంబైన శ్రీకృష్ణవిలాసంబను మహాప్రబంధరాజంబునందు సర్వంబునూ చతుర్థాశ్వాసము.

S. శ్రీకృష్ణవిలాసము. 1—to 4. ఆశ్వాసములు. శ్రీకృష్ణునిచేష్టాదికమంతయు నిందువర్ణితము

R. సమగ్రము. వ్రాలుమంచివి. తప్పులుకొద్ది. శైథిల్యగ్రంథపాతములులేవు.

271. M. 262 16×1¾ 89 సమగ్రము.

R. 3-4 ఆశ్వాసాంతగద్యలయందుగ్రంథనామము "శ్రీకృష్ణలీలావిలాసమని చెప్పబడినది. గ్రంథాంతముననిట్లువ్రాయబడియున్నది. "పద్యకావ్యంకృష్ణ లీలావిలాసం తెలుగులిపినివీరభద్రయ్యనుకుప్పయ్యనుకూడాలాశినది."

The scribes' names are Vīrabhadrayya and Kuppaya.

Veṅkanārya of Maudgalya Gōtra is the son of Raṅganāmātya. The work contains four Āśvāsās.

272–273. * శ్రీరంగమాహాత్మ్యము.

(కట్టా వరదరాజు.)

ŚRĪRAṄGAMĀHĀTMYAMU. (Kattā Varadarāzu.)

272. M. 273 15×1½ 174 1–10 ఆ. సమగ్రము.

273. ,, 274 16½×1½ 140 ,, ,,

---

274. శ్రీరంగమాహాత్మ్యము. (రాజగోపాల.)

ŚRIRAṄGAMĀHĀTMYAMU. (Rājagōpāla.)

M. 275; S—15½×1¼; L—36; ll. 5; G—684.

Beginning:

క॥ శ్రీవరభవహరశుభకర, దేవారిమదాపహారదీనార్తిహరా
భూవరద దేవకీసుత, కావుము శ్రీవత్సవక్షకంజదళాక్షా.
* * * మత్కులజులనొగినుతియింతుఁ.

క॥ హరితసగోత్రోద్భవుఁడై, పరగెఁదగ జక్కిలేటివంశాగ్రణియై
వరమల్లరసామాత్యుఁడు, ధరలోఁ బొగడొందె నతనితనయుం డెలమిన్.

క॥ నరపతిచేఁ బ్రియ మొందెను, నరసాగ్రేసరుఁడు గోగునాడిలనేలెన్
వరకుతురిదుర్గమంబున, గూతనమునఁనుండి నృపులు కొనియాడంగన్.

క॥ అతనితనూభవుఁడగుచును, అతిశయముగఁదనరె తిమ్మయామాత్యుఁడిలన్
సుతుఁడై యతనికి రంగయ * *

క॥ ఆరంగమంత్రియంగన, * *
మీరుచు రంగమ్మాఖ్యను, ఆరమణికి రంగఘనునికాత్మజు లెలమిన్.

క॥ రంగామాత్యుఁడు తిమ్మయ, సంగరనర రాజగోపసచివుండునును
తుంగతకృష్ణాచార్యులు, పొంగుచునిల పొడమిర వుడుబుధులెన్నంగన్.

క॥ వారలలోపల నెల్లను, కూరిమి దుర్గంబు రాజగోపాలుఁడనన్
పేరును పెంపును గంటిని, శ్రీరమణునికృపనునొక్క కృతిబూనిమదిన్.

క॥ దేవాసీమాహాత్మ్యము, యీవసుధజనాలి కెల్ల నేర్పడ దెలియన్
గావింతు కందమాలిక, గావరదా కృష్ణ నీదు కరుణదలిర్పన్.

క॥ మాధవునికి మధువైరికి, * * *

End:

క॥ ఇది బ్రాహ్మంబుపురాణము, నుదితంబై వెలయు భువికిను పకృతిగాగన్
సదయుఁడనై తెనిగించితి, కుదురుగ దుర్గంబు రాజగోపాలకృతిన్.

క॥ మురనరకశకటపౌండ్రక, శరబకచాణూరమల్లకంసాంతక శ్రీ
కరహరి పాండవరంజన, కరుణాకర విమలచరిత గజరాజనుతా.

Colophon:

క॥ ఇదిస్వప్నలబ్ధకవితా, భ్యుదయుండగురాజగోపబుధుఁడొనరించెన్
సదమలరంగమహాత్మ్య, స్పదమాశ్వాసమయిదవదియై వెలయున్.

S. శ్రీరంగమాహాత్మ్యము. నారదునకుశివుఁడుచెప్పుచున్నట్లు శ్రీరంగమాహాత్మ్యముపవర్ణితంబయ్యె. 1—5 ఆశ్వాసములు.

R. సంపూర్ణము. వ్రాఁతచక్కనిది. గ్రంథపాత్రశైథిల్యములుగానరావు. 19-వ పత్రపుచివరభాగముకొంతశిథిలమయియుందుగననగును. విశేషములుదాహృతమువలనదెలియునది.

Rājagōpāla is the son of Raṅganāmātya and Raṅgamma. This contains five Āśvāsās.

---

275. సంక్షేపరామాయణము.

SAMKṢĒPARĀMĀYAṆAMU.

M. 25; S—13×1; L—20; ll.—3; G—65.

Beginning:

మ॥ అమరేంద్రాశనుబూర్ణచంద్రుఁడుదితుండైనట్టినారాయణాం
శమునంబుట్టిమదాంధరావణశిరస్సంఘాతసంఛేదన
క్రమణోద్దాముఁడురాముఁడాగరితకున్ గౌసల్యకున్ సన్నుతా
శ్రమనైర్మల్య-దుల్బకంచితజనస్సంసారసాఫల్యకున్.

మ॥ సవరక్షార్థముతంద్రిపంపఁజనివిశ్వామిత్రుఁడుండంగదా
నవలీలందునుమాడిరాముఁడదయుండై బాలుఁడై కుంతల
చ్ఛవిసంపజ్జితహాటకన్ కపటభాషాభాసురన్నాటకన్
జవభిన్నాయమఘోటకన్ కరవిరాజత్ఖేటకన్ తాటకన్.

End:

క॥ బంధురబలుఁడగుభరతుఁడు, గంధర్వచయంబుచంపికనకాదులకున్
బంధకరుఁడన్నకిచ్చెను, బంధువులునుమాతృజనులుప్రజలునుమెచ్చన్.

ఆ. మధువనంబులోనమధునందనుండగు, లవణుజంపిభుజబలంబువెరసి
మధుపురంబుచేసిమధుభాషిశత్రుఘ్నుఁ, డన్నరామచంద్రు.........?

Colophon : Nil.

R. గ్రంథమసంపూర్ణము. రామాయణకథసంక్షేపముగఁజెప్పఁబడియెను. వ్రాఁత యొకమాదిరిగనున్నది.తప్పులులేకపోలేదు. శైథిల్యగ్రంథపాతములుగన్పట్టవు. గ్రంథమునయెక్కడను గ్రంథకర్తృనామాదికములుగన్పట్టవు. కృతిభర్తలేఁడు. ఆశ్వాసములు, ఆశ్వాసాంతగద్యములుగూడమృగ్యములు.

This work is Saṃkṣēparāmāyaṇamu of unknown authorship. Neither the usual divison into Āśvāsās nor the colophon is to be found. The Ms. is incomplete.

---

276. సత్యభామాకల్యాణము. (బైరునారాయణ.)

SATYABHĀMĀKALYĀṆAMU. (Bairu Nārāyaṇa.)

M. 295 ; S—14×1 ; L—39 ; ll.—4 ; G—624.

Beginning :

......................., అట్టిలోకైకమాతచేపట్టిమాకు
చెలిమితోవాక్పటుత్వంబుసేయుగాదు, సకలసద్గుణనికురుంబశారదాంబ.

క॥ సామీాయనిశ్రీరాముని, సామీాప్యమునందునిలిచినదమలభక్తిన్
తామీారినసామీారిని, వేమారునుగొలిచిచేరివినుతియొనర్తున్.

తే॥ * * * గుండ్లపూడి
రామచంద్రార్యమద్గురుస్వామిదలతు
* * *

సీ॥ ఆవంశమునకీర్తినధిగమించిచెలంగె, నయశా.................
......................, నుభావండుచింతనభూవిభుండు
తత్సుతులైకొండధరణీంద్రుఁడునులింగ, జనపతిబొమ్మనజగతిపతిగిరి
ఆముప్పరిలోకొండయక్షితిపతిగాంచె, పరయాఖ్యపోలభూరమణుని

తే॥ గురువమహీనాథుయల్లయధరణివరుని, చినగురువభర్తబొమ్మయజనవరేణ్యు
ఘనునికొండాధిపునికేసరుమనుజపతిని, అక్కధరణీశచంద్రునియక్కజముగ.

క॥ అందరలోనఘనుండువు, రందరనిజవైభవుండురాజితహిమన
త్కుందమహనీయకీర్తుఁడా, పొందమరన్బైరుగురవభూపతినెగడెన్.

తే॥ అతని దేవేరిసరివేరియనగమీరి, గుణమహితరత్ననికురుంబగోపమాంబ
జంగభూపతిచినజంగభూ...గతినాథు, బాలజంగావునిగాంచెభవ్యకీర్తి.

చ॥ * * * ఆ,
శరధిగభీరుఁబైరుపెదజంగనృపాలునినెన్నశక్యమే.

క॥ * * * , జాటించెంబైరుచిన్నజంగముధరణిన్.

క॥ * * * , బాలజంగరమణుండమరున్.

క॥ శృంగారలలితగ(తి)పెద, జంగాధిపుఁడాదరమునసద్గుణములచే
బంగారుకొండయనదగు, గంగాంబవివాహమయ్యెగౌరవమెసగన్.

క॥ ఆరమణిజంగమహీవరు, కారుణ్యతవెంకట...ఘనుగిరిధైర్యున్
నారాయణాఖ్యునన్నను, భూరిజయాటోపగోపభూపతిఁగాంచెన్.

తే॥ అందునవెంకటాధీశుఁడాదరమున, నతులసంపన్నుఁడైవెంగళాంబయందు
పద్మనాభునిరాజగోపాలవరుని, రంగపతిరామధారుణీరమణుగాంచె.

క॥ ఆతనయులుసోదరులును, చేతోమోదంబుతోడచెలిమి...లింపన్
ప్రీతితళుకొత్తననుగని, యాతతధైర్యాద్రివెంకటాద్రిప్రియోక్తిన్.

క॥ అనుజాయనికూరిమితో, ననుజేరఁగబిలిచినీవానర్చెడుకృతికిన్
ఘనుజానకీమనోహరు, నినుజేయుమన్నమంచిదేయనివేడ్కన్.

* * *

షష్ఠ్యంతాలు. * * శ్రీరఘురామునకున్.

End :

ఉత్సాహము॥ నీరజప్రభూతగీతనిత్యసత్యభాషణా
క్రూరకర్మచిత్తమత్తఘోరవీరశోషణా
హారికాంతినవ్యదివ్యహారహీరభూషణా
సారసామవేదనాదసక్తభక్తపోషణా.

Colophon :

గద్య॥ ఇదిశ్రీరామచంద్రకరుణాకటాక్షలబ్ధసరసకవితాచాతుర్యవెంకటాద్రిసోద
ర్యజంగమనాయకసుపుత్రజలశులగోత్రపవిత్ర హరికథాపారాయణబైరునా
రాయణ ప్రణీతంబైనశ్రీసత్యభామాకల్యాణంబునందుఁబ్రథమాశ్వాసము.

S. సత్యభామాకల్యాణము. 1-వ ఆశ్వాసము.

R. సంపూర్ణముగాదు. మొదటకొన్నిప్రార్థనాపద్యములుకొంఅవడిమె. తప్పులు లేకపోలేదు. శైథిల్యముగలదు. గ్రంథపాతముమెండు. గ్రంథాదిని రెండుపత్రములుస్వల్పావశిష్టములు. నాల్గవపత్రముసగముమాత్రము గానవయ్యెడి. విశే ములుదాహృతభాగమువలనం దెలిసికొనునది.

Bairu Nārāyaṇa is the son of Jaṅgama Nāyaka of Jalaśulagōtra. The Ms. is incomplete, containing only one Āśvāsa.

---

277. * సాంబోపాఖ్యానము. (రంగప్పరాజు.)

SĀMBŌPĀKHYĀNAMU. (Raṅgapparāzu.)

M.	244	$14 \times 1\frac{1}{4}$	115	అసమగ్రము.

278–282. * సారంగధరచరిత్రము.

(చేమకూర వెంకటకవి.)

SĀRAṄGADHARACARITRAMU.

(Cēmakūra Veṅkaṭa Kavi.)

278.	M.	203	$16 \times 1\frac{1}{2}$	86	1–3 ఆ.	సమగ్రము.
279.	,,	204	$13\frac{3}{4} \times 1\frac{1}{2}$	119		అసమగ్రము.
280.	,,	205	$18 \times 1\frac{1}{2}$	50		,,
281.	,,	206	$15\frac{1}{2} \times 1\frac{1}{4}$	77		,,
282.	,,	207	$17 \times 1\frac{3}{8}$	49		,,

---

283. సావిత్రీకల్యాణము.

SĀVITRĪKALYĀṆAMU.

M. 287; S—$27 \times 1\frac{3}{4}$; L—56; Il.—4; G—896.

Beginning:

శుభమస్తు.

తే॥ అవధరింపుముపాండవేయాగ్రజునకు, నవలికథయందుగల్గువృత్తాంతమెల్ల
నానుపూర్విగదెల్పనమ్మౌనిచంద్రుఁ, డింపుపలుకులమొపులకింపుచుండ.

End:

చ॥ చనిమరునాఁడుతానకలసంభ్రమముల్ తనరంగసత్యవం
తునకునుగట్టిపట్టముజనుల్ కొనియాడన?తయతండ్రిగ
ట్టినఁగుణిమైభరించెధరణీనరిచేయగగూడదానరేం
ద్రునకలరాజసమ్మునకునుఁ మరిశేషునిదిగ్గజంబులన్. శ్రీ.

Colophon: nil.

S. సావిత్రీకల్యాణము.

R. అసమగ్రము. వ్రాఁతచక్కనిదే. తప్పులుగలవు. శైథిల్యగ్రంథపాతములు
గలవు. కవితెలియదు. ఇందాశ్వాసవిభాగముగానరాదు. కథాభాగమంత
యుసంపూర్ణము. కవివంశావళిగానిఆశ్వాసాంతగద్యముగానిగానరాదు.

This work is Sāvitrīkalyāṇamu of unknown authorship. There is not to be found the usual division into Āśvāsās, or the beginning and ending. But the body of the work is complete.

---

284. * సుదక్షిణాపరిణయము. (తెనాలి అన్నయ్య.)

SUDAKṢIṆĀPARIṆAYAMU. (Tenāli Annayya.)

M. 291 $16\frac{1}{2} \times 1\frac{1}{2}$ 123 1—5 ఆ. సమగ్రము.

R. ప్రతితుదినిట్లుగలదు. "వికృతినామసంవత్సరంమాఘశుద్ధదశమిగురువారం
వఱకు సుదక్షిణాపరిణయంలో పంచమాశ్వాసం కంజెర్ల రంగనాధంవ్రాశి
మహారాజసాయుబువారికిచ్చినది."

The scribe is Kañcarla Raṅganāthamu. The date of transcription is Thursday, the 10th day of the bright fortnight of the Māgha month in the year Vikṛti, *i. e.*, 18th January, 1711 A. D.

---

285 * సురాభాండేశ్వరము. (ఘట్టుప్రభు.)

SURĀBHĀNḌĒŚVARAMU. (Ghattu Prabhu.)

M. 39 15×5½ 38 దేవనాగరలిపిలోనున్నది. సమగ్రము.

R. This is a Paper Manuscript.

---

286. * హరవిలాసము. (శ్రీనాథుడు.)

HARAVILĀSAMU. (Srīnātha.)

M. 254 16×1⅜ 78 1—7 ఆ. సమగ్రము.

---

287. * హరివంశము. (ఎఱ్ఱాప్రెగడ.)

HARIVAMŚAMU. (Errāpregaḍa.)

M. 100 19×1½ 57 1—4 ఆ. అసమగ్రము.

288–292. * హరిశ్చంద్రోపాఖ్యానము. (శంకరకవి.)

HARIŚCANDRŌPĀKHYĀNAMU. (Śaṅkara Kavi.)

288.	M.	233	16½×1½	131	1—5 ఆ.	సమగ్రము.
289.	,,	234		25		అసమగ్రము.
290.	,,	234-a	19×1½	39		,,
291.	,,	235	12×1¼	81		,,
292.	,,	227-b	12×1½			,,

No. 292. ఇందిగ్రంథము 19 to 30 ఆకులందుగలదు.

---

293. అనుభవదర్పణము. (పరమానందతీర్థ.)

ANUBHAVADARPAṆAMU. (Paramānandatīrtha.)

B. 11096; S—14½×1¼; L—70; ll.—6-7; G—1500.

Beginning:

శ్రీగురువరచంద్రుసిద్ధమౌనీంద్రు, యోగివైభసాంద్రుయుక్తిని స్తంద్రు

* * *

తెలివిదత్తాత్రేయ దేశికస్వామి, దలచిసేవించికీర్తనలొప్పఁజేసి

ఆనందమునపరమానందతీర్థ, మౌనీంద్రుఁడనుమహామహిమదీపింప

ననుభవదర్పణంబనుమహాగ్రంథ, మనుపమవాక్ప్రౌఢిమలరరచింతు.

End:

మహనీయసంయమిసమాజము, గుహనిభాగ్యోన్నతిగొనియాడతరమే

ననగతనిరతిశయానందుఁడగుచు, * * *

పరమార్థవిజ్ఞానభాసురమైన, యురుతరవిజ్ఞానమందుమరుగాత.

Colophon:

శ్రీమదానందవిస్తీర్ణసుధాబ్ధి సోమపరంధామ సుగుణాభిరామయమిసార్వ

భౌమదత్తాత్రేయపాదకమలరజఃపుంజకలితలలాట శ్రీమత్పరమహంసపరివ్రా

జకాచార్యపరమానందతీర్థవాచాసుధాసారవర్షితంబైనఅనుభవదర్పణంబను

కృతియందు అనుపమంబగుచతుర్థాశ్వాసము.

S. అనుభవదర్పణము. 1—4 ఆ. ఇదియొకవేదాంతవిషయప్రతిపాదకగ్రంథము.

R. సమగ్రము. వ్రాలుచక్కనివి. తప్పులుగలవు. గ్రంథపాతముస్వల్పము. శైథిల్యముగలదు. ఈప్రతిలోనీగ్రంథముతరువాత "పాదసూత్రం,గుప్తమంత్రార్థం, చిన్మాత్రప్రకరణం, అఖండైకరసప్రకరణం," ఈమొదలుగాగలశీర్షికలతో నున్న సంస్కృతగ్రంథములు 15 పత్రములలోవ్రాయఁబడినవిగాననగు.

Paramānandatīrtha's Anubhavadarpaṇa contains four Āśvāsās and deals with Vēdānta Philosophy.

---

294. కపోతవాక్యము.

KAPŌTAVĀKYAMU.

M. 371; S—13½×1; L.—23; ll.—4; G—276.

Beginning:

ఆదినారాయణునర్కకులేశు, పాదంబుమనసులోఁబాయకనిల్పి
అభవుండుమొదలైనయమరులనెల్ల, విభవంబుగాదలతువిఘ్ననాయకుని

*   *   *

వలనొప్పగకపోతవాక్యంబుచెప్పి, జలజాక్షుఁడగురామచంద్రునికీర్తి
తప్పులెన్నకమీరుతగునక్షరములు, వొప్పుగాదిద్దుడీవౌనరపండితులు.

End:

ఏణాక్షిచూచెదననియుతమకమున, ఇక్కడదాఁటెవననీళ్లలోఁపడితి?
మక్కువగావరేమీరుమమ్మనచు, అనిననాఖచరులుఅప్పుడుప్రేమ
వినవయ్యయెలిశేచెలినవినలేదు, మున్ననుయేరులుముదముతోఁదాఁటి
యెన్నండుమేమునుయెరుగమునీకు, అసమా...............

Colophon: Nil.

S. కపోతవాక్యము. రావణుఁడువిభీషణునిగృహమునుండివెడలగొట్టుట మొదలు గాగలరామాయణకథదీనఁజెప్పఁబడెను.

R. సంపూర్ణముగాదు. గ్రంథాంతముగనుపట్టదు. వ్రాఁతయొకమాదిరిది. తప్పులు, శైథిల్యము,గ్రంథపాతములుగూడఁగలవు. కర్తృనామముగానరాదు.

Kapōtavākyamu contains the story of the Rāmāyaṇa commencing from the driving away of Vibhīṣaṇa by Rāvaṇa from his kingdom, consequent upon the former's criticism of the action of the latter in relation to Sīta. The author's name is not traceable.

---

295. కలియుగమంజరి. (అప్పసుకవి.)

KALIYUGAMAÑJARI. (Appa Sukavi.)

M. 402; S—17×1¼; L—4; ll.—4; G—64.

Beginning:

శ్రీకరభవహరశివజయశంకర, అగమగోచరఅఖిలదయాకర
గజచర్మాంబరకమలభవార్చిత, భక్తవత్సలాపరమపవిత్రుఁడ
అఖిలభువనలోకాధిపజయజయ, కందుకూరిపురిఘనసోమేశ్వర

దేవదేవా దేవదయానిధి, వివరముగానావిన్నపమొక్కటి
కలియుగమహిమలకట్టడిచెప్పెద, పుణ్యంబేమియుపోడమనుజులకు.

End:

పొల్లెల్లనుపెనఁబ్రోవుపోయఁగా, వొట్టిగింజవోకటున్నవిధంబున
నూటవెయ్యిటనఁనూతనమగుచును, వుత్తమపురుషులువోకొక్కరింతే.

* * *

దయచూడుముపురిదైవశిఖామణి, రక్షింపుము వోరజతగిరీశ్వర
కలియుగమంజరిక్రమము..., సరవినివ్రాసినచదివినవిన్నను
సకలసంపదలుసంభవమగును.

Colophon: Nil.

S. కలియుగమంజరి. దీనఁగలియుగధర్మములు సెప్పంబడియె.

R. సమగ్రము. వ్రాఁతయందమయినది. తప్పులులేవు. శైథిల్యగ్రంథపాతములు స్వల్పములు. ఈభాగమునకవినామముగానరాదు. కాని "వరదరాజమంజరి" అనుపేరనీగ్రంథపుఁజివరనొకమంజరీగ్రంథము వ్రాయఁబడియె. అద్దానికికర్త "అప్పసుకవి" అనియున్నది. దీనికిగూడనాతఁడేకవిగానోపును.

Kaliyugamañjari deals with the general features of the Kaliyuga. The name of the author is not mentioned here. But Appa Sukavi, the author of Varadarājamañjari forming the latter part of this Ms., might be the author of this work also.

296–298. కుశలవోపాఖ్యానము. (రామనార్యుఁడు.)

KUŚALAVŌPĀKHYĀNAMU. (Rāmanārya.)

M. 240; S—16½×1½; L—90; ll.—5; G—1800.

Beginning:

శ్రీయురంబునకలిగిచెన్నొందునభయ, దాయకునకుజగత్త్రయనాయకునకు

* * *

తెలియవిన్నపముగాద్విపదరూపమున, పలికెదకుశలవోపాఖ్యానమెలమి
అనిచెప్పఁబూనితినారఘూత్తముని, మనముననిలిపియిష్టార్థసిద్ధికిట్లనియె.

End:

సఖులతోడను బ్రాణసఖియలతోడ, నఖిలసుఖావాప్తినలరుచుండుదురు
దురితవిముక్తులై తోయజనయన, కరుణగాంతురునిత్యకైవల్యపదము
అనుచుసూతుఁడుచెప్పనాశౌనకాది,మునులందఱును డెందములమెచ్చిరనుచు.

Colophon:

కృతులకు హెచ్చుసంగీతసాహిత్య, చతురుండుతిరుమలాచార్యశిష్యుండు
తనలోకుఁడగునందనగరాగ్రహార, పతిలావనూరియౌబళమంత్రిసుతుఁడు
రామకథావిశారదుఁడైనసుకవి, రామనార్యుఁడుకవిరాజమిత్రుండు
నీకుబ్రియంబుగానృపసార్వభౌమ, కాకుత్స్థకులరామకల్యాణరామ
సమధురరీతిమైజెమినిభార, తమునవిస్తరమువిస్తారంబుగ్గృతుల
నలవడకుశలవోపాఖ్యానమెలమి, పలికితినుత్తరభాగంబువినుము.

S. కుశలవోపాఖ్యానము. పూర్వోత్తరభాగములు.

R. వ్రాఁతయందమైనది. గ్రంథముసంపూర్ణము. గ్రంథపాతములేదు. తప్పులు లేవు. శైథిల్యములేదు.

Rāmanārya is the disciple of Tirumalācārya and son of Aubala Mantri. Kuśalavōpākhyānamu is dedicated to Śrī Rāma.

297.	M.	241	$13\frac{1}{2}\times1$	200	అసమగ్రము.
298.	,,	242	$13\frac{1}{2}\times1\frac{1}{4}$	65	,,

---

299. కృష్ణార్జునసంవాదము. (గోపప్రధానుఁడు.)

KṚṢṆĀRJUNASAMVĀDAMU. (Gōpapradhāna.)

M. 382; S—$15\frac{3}{4}\times1\frac{1}{4}$; L—19; ll.—6-7; G—530

Beginning:

వెన్నుండుమో......తుమ్మెదపెదవులు, ...లిచ్చి
దండప్రణామంబుతగనాచరించి, నిండుమనంబుతోనిలిచియిట్లనియె
జగతీశయిప్పుడువసంతాగమమున, చిగురించెనుద్యానసీమభూజములు.

* * *

End:

గాండీవికొనియాడిగంధర్వవిభుఁడు, దండిపుష్పకమెక్కితనపురికేగ
పాండవాగ్రజుఁడునుబరులజయించి, మండితకీర్తిభూమండలంబేలె
ఇవ్వసుంధరలోననీపుణ్యచరిత, మెవ్వరుచదివిననెవ్వరువినిన
....
అనుచుసూతుండు...లైనయట్టి, మునులకుసంతోషమునవిన్నవించె
.....................పేర, నక్తంచరాభ్రచండసమీరుపేర.

Colophon:

భక్తవత్సలుపేర.....................
............పాదజలజభృంగాయ, మానసుఁడుతిమ్మయమంత్రిసుతుఁడు
ధీసమున్నతుఁడునాదిండ్లచా............రకీర్తిగోపప్రధానుండు
చారుకృష్ణార్జునసంవాదమొనర, గూరచియించినత్కవులునుతింప
ఏచియీకృతిధరణీశులసభల, నాచంద్రతారార్కమైయొప్పగాత.

S. కృష్ణార్జునసంవాదము. ఈగ్రంథమునఁబ్రతిపాదితము గయోపాఖ్యానము.

R. సంపూర్ణముగాదు. గ్రంథాదినిగొంతలుప్తంబు. వ్రాఁతజిలుగు. తప్పులుగలవు. శైథిల్యముమెండు. గ్రంథపాతముగలదు. విశేషములకుదాహృతమరయునది.

The work deals with the story of Gayōpākhyāna.

---

300. ధర్మజకృష్ణసంవాదము. (నరసింహ.)

DHARMAJAKṚṢṆASAMVĀDAMU. (Narasimha.)

M. 378; S—17½×1¼; L—40; ll.—5-6; G—960.

Beginning:

శ్రీరఘుకులచంద్రుజితదానవేంద్రు, భూరిమంగళతేజభువనైకపూజ్యు
దినకరశశినేత్రు దేవకీపుత్రు, మనుజాశనులశత్రుమదనారిమిత్రు
పాయోధికన్యకాపాండవపక్షు, జయసంగరాశీలుజననుతలోలు.

End:

పసిడితీఁగెలుబోలుభామలుంబుత్రుఁ, లెసగంగరాజ్యంబులేలుచుండుదురు
అనియిట్లుశ్రీకృష్ణుఁడమ్మహాత్ములకు, వినిపించినట్టియీవృత్తాంతమెల్ల.

Colophon :

ధరలోనగడమతాతార్యవిమల, చరణపద్మాలాత్మ సేవించునట్టి
నరసింహనామాంకుసారసరజిత, పరగలోకములలో బ్రఖ్యాతమయ్యె
* * * , మునికుమారులుసుఖస్థితినుండిరంత.

S. ధర్మజకృష్ణసంవాదము. ధర్మజుఁడుశ్రీకృష్ణభగవానునిస్వర్గనరకములమహిమ తెలుపవేయనుటయుభగవానుఁడందులకియ్యకొనివానివృత్తాంతంబుసెప్పుట యునీగ్రంథమునఁబ్రతిపాదింపఁబడియె.

R. సంపూర్ణము. తప్పులుగలవు. వ్రాఁతమంచిదే. శైథిల్యముమెండు. గ్రంథపాతముగూడనట్లే. గ్రంథనామనిర్దేశింపఁబడియుండలేదు. తత్కర్తృనామము మాత్రముగన్పట్టు. 378 నం॥ గలయీగ్రంథమునమూఁడుగ్రంథములున్నవి.

Narasimha might be the disciple of Kadama Tātārya referred to with respect by the author. The name of this work is to be inferred from the subject-matter.

301–302. నలచరిత్రము.

NALACARITRAMU.

M. 218; S—12×1¼; L—92; ll.—6; G—1840.

Beginning :

ముననిట్లువ్రాయఁబడియున్నది. "శ్రీవెంకటేశకృపగలిగినట్టిమహానుభావుండు దేవగిరిపురవరాధీశ్వరుండు, శాలిహోత్రవంశవిస్తారకుండు మహామేరు సమానధీరుండు......వంశపావనుండు మాండవ్యఋషిగోత్రుఁడు...... న్నారు శెట్టిగారి కుమారుండు గురువయ్య రాయించినపుస్తకం సానందచరిత్రం సంపూర్ణము. అక్షయసంవత్సరభాల్గుణశుక్లపక్షములోవిదియా సోమవారం రేవతీనక్షత్రం ౧౧ తేదీనివ్రాసినపుస్తకం. మంగళంమహాత్ శ్రీశ్రీశ్రీ. పె...సరిమళ్లమందుకల్యాణరాముని కొమారుండులోకయ్యవ్రాసినపుస్తకం ప్రతినున్నక్రమానరాసినాను." గ్రంథముఖపత్రమున "శ్రీకంఠసరసిమదరాజ హంసే" యనిప్రారంభముగలరెండుశ్లోకములచేలోకేశ్వరిన్నుతింపంబడియె.

This work contains the story of a high-souled person named Sānanda. The date of transcription is Monday the second day of the bright fortnight of the Phālguna month in the year Akṣaya.

365.	M.	212	$14\times1\frac{1}{4}$	52	సమగ్రము.
366.	,,	389	$14\times1\frac{1}{2}$	89	,,
367.	,,	390	$15\times1\frac{1}{4}$	49	అసమగ్రము

R. 366-367. పై రెండుగ్రంథములయాదిని "సానందగణేశ్వరము" అని వ్రాయఁబడియున్నది.

368–373. * హరిశ్చంద్రోపాఖ్యానము.

(గౌరనమంత్రి.)

HARIŚCANDRŌPĀKHYĀNAMU. (Gaurana Mantri.)

368.	M.	236	$16\frac{1}{2}\times1\frac{1}{2}$	116	సమగ్రము.
369.	,,	237	$15\frac{1}{4}\times1\frac{1}{4}$	116	,,
370.	,,	238	$16\frac{1}{2}\times1\frac{1}{4}$	79	,,
371.	,,	239	$11\frac{1}{2}\times1\frac{3}{8}$	118	,,
372.	,,	362	$11\times1\frac{3}{4}$	81	అసమగ్రము.
373.	,,	447	$10\frac{1}{2}\times1\frac{3}{8}$	108	,,

374. అరుణాద్రిలింగశతకము.

ARUṆĀDRILIṄGAŚATAKAMU.

M. 179; S—$10\frac{3}{10}\times1\frac{2}{10}$; L—12; ll.—7; G—106.

Beginning:

సీ॥ శ్రీకంఠనినుపూజ చేసెదనంటినా, హరియంతవానికినలవిగాదు
చెలిమితోనీసేవఁజేసెదనంటినా, సురలకైననుచేరశరముగాదు
వేడ్కనీకీర్తి నివినుతింత్తునంటినా, నలువరాణికినైననలవిగాదు
విద్యలనీమది వెలయింతునంటినా, నీవుమెచ్చేపాటినేర్వలేను
తే॥ ఇంకనొక్కటిమదిదోఁచెనింపుమీర, నీదుమంత్రంబుమదిలోననిలువజేసి
గురువుదైవంబుగానినుగొలుతునెపుడు, అగజయర్ధాంగ శ్రీయరుణాద్రిలింగ.

End:

సీ॥ చాటించితిదినరసుంకఁ కాఁడని, పరులుచేసెడియట్టిబాధకొరకు
తనయులుయేమన్నతండ్రికిముట్టింతె, కోపగించకజగత్సాక్షినీవు
గురుపత్నితోఁగూడిగోవధఁజేసెను, తురకలదైవమాతోయజారి
శరణుఁజొచ్చినవానికరుణతోరమ్మని, శిరముననిడుకొనిచెలగినావు
తే॥ ...పూజించిభజియించినిన్నుగొలిచి, నీవెదైవంబనిమదినెంచువాని
కిష్టమగుకోర్కెలకు...ష్టుతనము, అగజయర్ధాంగ శ్రీయరుణాద్రిలింగ.

Colophon: Nil.

S. అరుణాద్రిలింగశతకము.

R. అసమగ్రము. వ్రాంతయొకమాదిరిది. తప్పులుగలవు. శైథిల్యము హెచ్చు. గ్రంథపాతమధికము. ముఖపత్రముననానావిధపద్యములనిగలదు. అచ్చట చ్చటగ్రంథమునవింకనగొన్ని పద్యములుగలవు.

This work is incomplete. The name of the author is not to be found.

---

375. కామాక్షిశతకము.

KĀMĀKṢIŚATAKAMU.

M. 419-a S—$17\frac{1}{4}\times1$; L—5; ll.—4; G—100.

Beginning :

ఉ॥ శ్రీలు చెలంగ నామనవిచిత్తములోపలనుంచినీవునా
పాలనుగల్గిసంతతముభాసురమైనశుభంబులీయమీా
నీలగళప్రమోదకునినిర్మలచిత్తునికీవుమేటియు
వ్వాలపుకాంచిపురిఅంబమదంబఫలప్రదాయకీ.

End :

ఉ॥ అందెలుకంకణంబులునుహాటక......గజ్జలాదిగా
ముందుగమ్రోయగాసురసమూహముల్లెల్లనుతింపశూ
దింధిరధిక్కధిక్కమకధీరతనీవునటింపబూనవా
అందముగానుకాంచిపురిఅంబమదంబఫలప్రదాయకీ.

Colophon : Nil.

S. కామాక్షిశతకము.

R. సంపూర్ణముగాదు. ప్రాఁతరోఁత. తప్పులుగలవు. శైథిల్యముచూపట్టు. గ్రంథపాతముంగలదు. గ్రంథకర్తృనామంబులుగన్పట్టవు. ముఃఖపత్రమున "మీనాక్షిశతకము" అనియున్నది. కాంచిపురినున్నదికామాక్షిగాని, మీనాక్షిగాకుంటనా నామంబుపొసంగదనితోఁచెడిని. అక్కతన కామాక్షి శతకమను పేర వ్యవహరింపఁబడెను.

This work may be entitled Kāmākṣiśatakamu from its subject-matter. The name of the author is not mentioned.

376–377. * కాళహస్తీశ్వరశతకము. (ధూర్జటి.)

KĀLAHASTĪŚVARAŚATAKAMU. (Dhūrjaṭi)

376.	M.	436	15×1¼	12	సమగ్రము.
377.	,,	439	11½×1½	19	అసమగ్రము.

378–379. * కాళహస్తిలింగశతకము. (విరూపాక్షకవి.)

KĀLAHASTILIṄGAŚATAKAMU. (Virūpākṣa Kavi.)

378.	M.	437	14½×1¼	38	సమగ్రము.
379.	,,	438	15×1¼	20	అసమగ్రము.

380. దత్తాత్రేయశతకము. (పరమానందతీర్థ.)

DATTĀTRĒYAŚATAKAMU. (Paramānanda Tīrtha.)

M. 409; S—17×1¾; L—8; ll.—4; G—144.

Beginning:

క॥ శ్రీవిలసితవరసంయమి, సేవితపాదారవిందచింతితఫలదా
కావుమునను నెల్లప్పుడు, దావరముగగుణవిధేయదత్తాత్రేయా.

*　　*　　*

క॥ పరమానందయతీంద్రుఁడు, పరమవివేకానుబంధభాగ్యోన్నతిచే
విరచించెదకృతిగై కొను, తరమిడికరుణావిధేయదత్తాత్రేయా.

End:

మ॥ శ్రీవిఖ్యాతిగనాత్మతత్వరచనాసిద్ధాంతవాక్యార్థముల్
శివిస్మిరగకందపద్యములప్రౌఢింజెప్పియర్పించితిన్
దేవానీకునుఁభక్తవత్సలతప్రీతిఁన న్నుమన్నించుప్ర
జ్ఞావిఖ్యాతవిమోదచిత్తమునదత్తాత్రేయనిత్యోదయా.

Colophon:

క॥ పరమార్థప్రతిపాదన, మరుదందగయోగివరులకానందముగా
పరమానందయతీంద్రుఁడు, ధరనాచంద్రార్కముఁగనుతగరచియించెన్.

S. దత్తాత్రేయశతకము.

R. సంపూర్ణము. వ్రాఁతయందమైనది. తప్పులులేవు. శైథిల్యముమెండు. గ్రంథపాతములులేవు.

---

381. నారాయణశతకము.

NĀRĀYAṆAŚATAKAMU.

M. 422; S—16×1¼; L—14; ll.—5; G—150.

Beginning:

శా॥ శ్రీరామామణిపాదపంకజమ్మృదుశ్రీతజ్ఞపాదాబ్జశ్శ్రీం
గారాకారశరీరకారుకరుణాగంభీరసద్భక్తమం

దారాంభోరుహా.......................

............నాదురితముల్ భంజింపు నారాయణా.

* * *

శా॥ భూతవ్రాతమునంబుజాసనుఁడవై పుట్టింతువిష్ణుండవై
ప్రీతింబ్రోతుహరుండవై చెరుతునిర్భేద్యుండవై త్రైగుణో
పేతంబై పరతత్త్వమైనిలుచునీపెంపెవ్వరుంగానరు
ధాతాబ్జాతసుజాతదీపితపదాబ్జశ్రేష్ఠనారాయణా.

End:

మ॥ మమహాంకారవికారసంభవమహామంత్రాదిలోభాంధకా
రముచేముక్తికి నేఁగిమార్గమునుదారాలింకనాత్తోనని
ర్మమలాతాపాంగదయాదదవాకురువెసన్ వెల్లింపుపెంపారనో?
కమలాస్యేందువిహారవక్షలలితాకంజాక్షనారాయణా.

మ॥ సతతాచారముసూనృతంబుకులముల్ సత్యంబునుల్ శీలముల్
అతిశాంతత్వముచిత్తశుద్ధికరముల్ అధ్యాత్మయుల్ దానముల్
ధృతియుల్ బంధముసర్వభూతహితముల్ దూరంబుగానున్న స
మ్మతికింజేరువనీనివాససుఖముల్ మానాథనారాయణా.

మ॥ నరసింహాచ్యుతవాసుదేవవికచన్నాళీకపత్రాక్షభూ
....
.....................మహాద్రైత్యారివైకుంఠమం
దిరపీతాంబరభక్తవత్సలకృపన్ దృష్టింపునారాయణా.

Colophon: Nil.

S. నారాయణశతకము.

R. సమగ్రము వ్రాఁతచక్కనిది. తప్పులుగలవు. శైథిల్యమత్యంతము. గ్రంథపాతముమెండు. గ్రంథకర్తృనామంబుమృగ్యంబు.

The name of the author is not traceable.

---

382. నరసభోజనుతి.

NARASABHŌJANUTI.

M. 419; S—17½×1; L—4; ll.—4; G—40.

Beginning :

సీ॥ శ్రీరంగనాథుని చెన్నొందమదిలోన, కోరిపూజలు చేసిమీరినావు
జంబునాథస్వామిసద్భక్తి సేవించి, వరములుగొనికీర్తినిలిపినావు
చెవ్వంగిలింగని చేరినన్నుతులీవు, గావించిపుణ్యముల్ గాంచినావు
ఎన్నికార్యములైనయీడేర్చిప్రభువుచే, బహుమానములుచాలబడసినావు
తే॥ ప్రౌఢివినయంబునేర్పుసంపదలఁ బొదల, పాండ్యరాజేంద్రుక్రీగన్నప్రబలినావు
భానుసమతేజదీక్షయప్రభుతనూజ, నరగుణసమాజదళవాయినరసభోజ.

End :

సీ॥ ......పౌజులకూలనేసిననీదు,....................
ఖండించునీఖడ్గధారకునిరతంబు, తనరు...భముమత్తేభములగు
...................., నీమెఱుగు సేడెమునకు మేలు మేలు
నీకుదీర్ఘాయు..........., ...

Colophon : Nil.

R. సమగ్రముగాదు. తప్పులుగలవు. వ్రాఁతరోఁత. శైథిల్యము మెండు. గ్రంథపాతముఁగూడనట్లే. గ్రంథతత్కర్తృనామంబులగపడవు. పత్రములుసగభాగము మిగిలియున్నవి. "దళవాయినరసభోజా" అనుటచేనాతనిస్తుతిరూపకమగు శతకమయిననుగానోపు. ఎట్లనినిర్ణయించుటకువీలుఁగన్పట్టదు. ఈతాళపత్ర ప్రతిలో మొదటసుమారు 10—15 పత్రములు, పరస్పరసంబంధవిరహితములగుపాటలు, పద్యములు, పద్దులు, అనువానితో నిండియున్నవి.

This work may be said to be Narasabhōjanuti since 'Narasabhōja' is addressed to in it. The name of the author too is not to be found. The Ms. is incomplete.

383—384. బంగరురంగనాయకశతకము.

BAṄGARURAṄGANĀYAKAŚATAKAMU.

M. 421 ; S—10×1½ ; L—17 ; ll.—6 ; G—408.

Beginning :

ఉ॥ శ్రీహరిపాదపూజనము సేసినయట్టిఫలంబువల్లనీ
మోహమునాదెుడఁగ నిలుపమోహముగాదయజూచినావునా

దాహముతీర మోవ్యమృతధారలు గ్రోలఁగనిచ్చి కౌఁగిటన్
దేహము జేర్చి వేగతమిదెల్ప వెబంగరురంగనాయకా.

End:

ఉ॥ ఏవగనైనమిమ్ముస్మరియించినపాపము లెల్లబోవునే
నీవగనూరుపద్యములు నెన్న గజెప్పితితప్పులొప్పగా
భావమునందునిల్పుదతిభాసురతన్... భక్తవత్సలా
కావవెయింక నన్ను కలకాలముబంగరురంగనాయకా

Colophon: Nil.

S. బంగరురంగనాయకశతకము. విరహదోధూయమానయగునాయకి నాయ
కునివేఁడురీతిగానిందుభక్తుఁడు కాముకియైభక్తవత్సలుఁడగు భగవంతుని నాయ
కునిగా వేడుచునూరుపద్యములు చెప్పెను.

R. సమగ్రము. వ్రాఁతమంచిది. తప్పులులేవు. శైథిల్యగ్రంథపాతములున్నవి కవి
తెలియదు.

384. M. 420 16×1¾ 13 సమగ్రము.

This work is Baṅgaruraṅganāyakaśatakamu of unknown authorship. Here, the devotee praises God, describing him as the lover and himself as His mistress.

385–390. * భాస్కరశతకము. (భాస్కరకవి.)

BHĀSKARAŚATAKAMU. (Bhāskara Kavi.)

385.	M.	440	15½×1½	13	సమగ్రము.
386.	,,	441	15½×1¼	26	,,
387.	,,	442	18×1½	11	,,
388.	,,	443	17½×1	12	అసమగ్రము.
389.	,,	444	15×1¼	9	,,
390.	,,	445	11¼×1¼	12	,,

R. 388. ఆద్యంతములనే వేవో యసమగ్రముగా వ్రాయఁబడియెను.
390. ఆద్యంతములభాస్కరశతకసంబంధము లేనిపద్యములుగానవగు.

391. మన్నారుశతకము. (పరమానందయతీంద్రుడు.)

MANNĀRUŚATAKAMU. (Paramānanda Yatīndra.)

M. 378-b; S—17½×1¼; L—3; ll.—5; G—50.

Beginning:

క॥ శ్రీమానినీమనోహర, సోమార్కవిశాలనేత్రసురనుతచరణా
దామోదరనీలమణి, శ్యామాననుబ్రోవవన్న సంపఁగిమన్నా.

క॥ పరమానందయతీంద్రుడు, పరిపూర్ణుఁడవయిననీమభక్తుండెలమిన్
విరచించెనునొకశతకము, శరణాగతసుప్రసన్న సంపఁగిమన్నా.

End:

క॥ తత్వంబెరుగకబ్రహ్మాత్వమునచరించువారిమాటలుఘృతకో
కత్వములవిమరచినని, స్సత్వములగునన్నవిన్న సంపఁగిమన్నా.

క॥ బూటకపుయోగినెఱుగక, పాటింతురుడబ్బు.........

Colophon: Nil.

S. మన్నారుశతకము.

R. సంపూర్ణముగాదు. నలుబదియవపద్యముకొంతవఱకుగలదు. వ్రాఁతమంచిది. తప్పులుగలవు. గ్రంథపాతముమెండు. శైథిల్యముగూడనట్లే. తంజాపూరుజిల్లాలోని మన్నారుగుడియనుగ్రామముననున్న సంపఁగిమన్నయనుదేవునిపైనీశతకము చెప్పఁబడె.

This work contains forty verses only. It contains the praise of God Mannārudēva, the presiding deity of Mannārguḍi in the Tanjore District.

392–395. * రఘువీరశతకము. (త్రిపురాంతకుఁడు.)

RAGHUVĪRAŚATAKAMU. (Tripurāntaka.)

392.	M.	415	19×1½	21	సమగ్రము.
393.	,,	416	14½×1¼	30	,,
394.	,,	416-a	11½×1¼	11	అసమగ్రము.
395.	,,	417	14×1	43	,,

R. 393. ఇందుగ్రంథకర్తృనామముగలపద్యముకలదు :

మ॥ అతులప్రౌఢిమమీరురాయకవియయ్యలరాజుసత్పుత్రుడం
చితభక్తింద్రిపురాంతకుండురచియించెందెన్నుపద్యంబులక్
శతకంబొక్కటిదీనినీకువినుమాచంద్రార్కమైనిల్చుప
ర్వతకన్యానుతయొంటిమిట్టరఘువీరాజానకీనాయకా.

396–397. * వజ్రపంజరశతకము.

VAJRAPAÑJARAŚATAKAMU.

396.	M.	423	$11\times1\frac{1}{4}$	10	అసమగ్రము.
397.	,,	418	$11\times1\frac{1}{4}$	3	,,

398–409. వెంకటేశశతకము. (తాళ్లపాకతిమ్మన.)

VEṄKATEŚAŚATAKAMU. (Tāllapāka Timmana.)

M. 427 ; S—$9\times1\frac{3}{4}$; L—38 ; ll.—5 ; G—380.

Beginning :

సీ॥ శ్రీదేవియురమునశిరసునఁదులసిభూ, కాంతవీఁపునపదాగ్రమునగంగ
కమలాసనుఁడునాభికాముఁడుమదినప, సవ్యవామాక్షులుశశియురవియు
ధ్వజమునగరుడుంపుతపసులుకాంతులు, సకలవాయువులునాసాపుటములు
జగములుకుక్షినిజలధులుతరులందు, ఘనరోమములుదేవగణములెల్ల

తే॥ కలిగిశోభిల్లునీమూర్తిదలఁచినీకు, సీసశతకంబుచెప్పెదచిత్తగింపు
కలితలక్ష్మీశసర్వజగన్నివేశ, విమలరవికోటిసంకాశవెంకటేశ.

End :

సీ॥ ధరలోననావులుదనదూడలకునెల్ల, పెట్టెనావాములుప్రియముతోడ
బొక్కలుద్రవ్వించిబోయెనానక్కలు, తనపిల్లలకునిరంతరమునుండ
దలఁచిదప్పికినీళ్లుద్రాగకూనలగని, కట్టెనాచెరువులుకప్పలెల్ల
ప్రియముతోరతిసల్పిబిడ్డలగనుమని, చెప్పెనాజిహ్మాంబుజీవులకును

తే॥ వట్టిభ్రమతలతమపుత్రవర్గమునకు, తల్లిదండ్రులుదలతురుధనముఁగూర్చఁ
గలితలక్ష్మీశసర్వజగన్నివేశ, విమలరవికోటిసంకాశ వెంకటేశ.

Colophon :

సీ॥ మాధవగోవిందమధుసూదనాచ్యుత, వామనప్రద్యుమ్నవాసుదేవ
కృష్ణదామోదరకేశవశ్రీధర, అనిరుద్ధపురుషోత్తమానిరుద్ధ
సంకర్షణాధోక్షజత్రివిక్రమపద్మ, నాభజనార్దనానారసింహ
శౌరిహృషీకేశనారాయణోపేంద్ర, తాలాంకముఖనామతాళపాక

తే॥ అమ్మనాచార్యసుతుతిమ్మనాహ్వయుండు, ప్రణుతిజేసినచేకొమ్ముపద్యశతకము
కలితలక్ష్మీశసర్వజగన్నివేశ, విమలరవికోటిసంకాశ వెంకటేశ.

S. వెంకటేశశతకము.

R. సమగ్రము. వ్రాఁతయొకతీరు. తప్పులుకొద్ది. శైథిల్యములేకపోలేదు. గ్రంథపాతములులేవు. పెక్కులీశతకగ్రంథములుగలవు. వానియందువెంకటేశతకమనివ్రాయఁబడియె కానివెంకటేశాయనియుండుటచే వెంకటేశశతకమని పేర్కొనఁబడియె. అన్నిప్రతులయందు నొకక్రమముననుసరించిపద్యములు వ్రాయఁబడలేదు. "కలితలక్ష్మీశసర్వజగన్నివేశ, విమలరవికోటిసంకాశ వెంకటేశ" యనుమకుటముతోనీశతకముగూర్చఁబడియె. గ్రంథకర్తతండ్రి అమ్మనాచార్యుఁడు.

399.	M.	425	16×1	37	సమగ్రము.
400.	,,	428	18×1	45	,,
401.	,,	424	12×1	26	అసమగ్రము.
402.	,,	429	18×1	36	,,
403.	,,	430	14×1	44	,,
404.	,,	431	14½×1½	28	,,
405.	,,	432	8×1	23	,,
406.	,,	433	11×1	17	,,
407.	,,	457	15×1½	10	,,
408.	,,	36	10×4	60	దేవనాగరిలిపిలోనున్నది. సమగ్రము.
409.	,,	21-a	9×4¼	36	,, ,,

R. 401. గ్రంథమున "భూతానుఆవేశమంత్రం, వీరభద్ర, శౌనకహనుమంత" మనుమంత్రములును "బాలస్త్రీసంభోగలక్షణము, సూచికాక్షయగుణము, వుత్పత్తి, రాజరోగనిదానము" అనునవి తెనుఁగువిపిలో సంస్కృతమున వ్రాయఁబడియె. మఱియు నరవభాషతోఁదెనుఁగులిపినికొంతగ్రంథమువ్రాయఁబడియె.

404. తొలిపత్రమునదీనియందు సుగ్రీవవిజయము వెంకటశతకమునున్నట్లువ్రాయఁబడియె. కానిసుగ్రీవవిజయముకానరాదు.

408—409. These are Paper Manuscripts.

---

410. వెంకటేశ్వరపంచచామరములు. (నామయోగి.)

VEṄKATĒŚVARAPAÑCACĀMARAMULU. (Nāmayōgi.)

M. 435-b; S—10×1⅜; L—5; ll.—6; G—90.

Beginning:

పంచచామరము. శ్రీరమాధిపాకృపాధురీణసుప్రవీణసం
సారదూరవాసరేంద్రచంద్రకోటిభాసురా
నీరజాసనాదివంద్యనిర్గుణస్వరూపఓం
కారనిర్వికారచిత్ప్రకాశవెంకటేశ్వరా.

*　　　*　　　*

పంచచామరము. పామరుండనై మదించిబ్రహ్మజాతకుండనై
కాముకుండనై తినిన్నుగానసైతినయ్యయో
తామసంబుమాన్చినన్నుధన్యుసేయుమీభువిన్
న్నామయోగిహృన్నివాసనాథవెంకటేశ్వరా.

End:

పంచచామరము. గొప్పకన్నులున్నుమంచిగొప్పనిగ్గుచన్నులున్
గొప్పకాపిరుందులున్నుగొప్పకొప్పుగల్గినన్
ఒప్పుమోహనాంగిరతికినొప్పుమంచువేడినన్
ఒప్పకున్నవాడెరాజయోగివెంకటేశ్వరా.

Colophon : Nil.

S. వెంకటేశ్వరపంచచామరవృత్తాలు. ఇయ్యది వేదాంతవిషయప్రతిపాదకము.

R. సమగ్రము. వ్రాంతచక్కనిది. తప్పులు లేకపోలేదు. శైథిల్యము లేదు. గ్రంథపాతము గూడఁ గన్పట్టదు. 40 పంచచామరములు గలవు.

This work is in praise of God Veṅkaṭēśvara of Tirupati. It contains only 40 verses of the Pañcacāmara Vṛtta.

411–415. * వేమనపద్యములు. (వేమన.)

VĒMANAPADHYAMULU. (Vēmana.)

411.	M.	406	$16\times1\frac{1}{2}$	23		340 పద్యములు.
412.	,,	407	$11\frac{1}{2}\times1$	73		170 ,,
413.	,,	408	$16\times1\frac{1}{4}$	12		300 ,,
414.	,,	457-a	$15\times1\frac{1}{2}$	15		అసమగ్రము.
415.	,,	35	$9\frac{3}{4}\times4$	70	నాగరలిపిలోనున్నది.	,,

R. 415. This is a Paper Manuscript.

416–417. * శ్రీకృష్ణశతకము.

SRĪKṚṢṆAŚATAKAMU.

416.	M.	411	$11\frac{1}{2}\times1$	20	అసమగ్రము.
417.	,,	412	$11\frac{1}{4}\times1\frac{1}{4}$	14	సమగ్రము.

418–421. * సుమతిశతకము.

SUMATIŚATAKAMU.

418.	M.	413	$14\frac{1}{2}\times1\frac{1}{4}$	17		అసమగ్రము.
419.	,,	414	$11\frac{1}{2}\times\frac{1}{4}$	19		,,
420.	,,	33	10×4	24	నాగరలిపిలోనున్నది.	సమగ్రము.
421.	,,	34	10×4	24	,,	,,

R. 420-421. These are Paper Manuscripts.

422. దండకము.

DAṆḌAKAMU.

B—11479; S—15⅓×1⅖; L—1; ll—7; G—25.

Beginning:

శ్రీరాజయోగప్రబోధప్రసన్నస్వయం జ్యోతిరానందపూర్ణస్వరూపాను సంధానుభోగావిశేషప్రవీణత్వ సంప్రాప్త చిద్రూపధారేయుండై ధీరుండై మించునాసద్గురుస్వామినిం జేరి.

End:

శ్రీసద్గురుస్వామినింజూచిసాష్టాంగదండప్రణామంబులం జేసియుత్సాహి మైమీాకృపంగంటిచిత్సౌఖ్యమంచుర్ మరిఁ సన్నుతుల్ సేసియోగీంద్ర చంద్రాచిదానందసాంద్రామహాయోగివర్యా సుఖజ్ఞప్తిధైర్యానిజజ్ఞాన చర్యానమస్తేనమస్తేనమస్తే. శ్రీరామ.

Colophon: Nil.

R. సమగ్రము. వ్రాంతరోంత, తప్పులుగలవు. శైథిల్యగ్రంథపాతములులేవు. కవి తెలియదు.

This work is a Daṇḍaka. Neither the name of the work or the author is to be found, nor, can they be inferred.

---

423. రాజగోపాలదండకము. (రాఘవ.)

RĀJAGŌPĀLADAṆḌAKAMU. (Rāghava.)

M. 401; S—16×1; L—8; ll—4; G—128.

Beginning:

శ్రీరుక్మిణీసత్యభామాముఖచద్వంద్వవిన్యస్తకస్తూరికాసారభోదారభూరి ప్రభావిస్ఫురత్కౌస్తుభప్రోల్లసద్వత్సవత్సాభిరక్షాసముత్సాహవేళా వినిర్వాతాఖర్వదోర్గర్వదుర్వారపూర్వామరగ్రామణీవారవారాశిరాట్కన్యకాధీశ.

End:

మాధుర్యముంజెందు సంస్కారముంజేయగా నెంచినానేర్చినట్లుల్లసన్మాధురీసాధురీతిన్విడంబించు మీాదివ్యలీలావిలాసాబ్ధిలోనర్ లవాంశంబు...ర్గిదం

డక స్ఫూర్తి గావించియర్పించితిఁ సత్కృపా శీలసంసేవితాదిత్య దైత్యారిహరా ణ్ణో నిజాలాశుభావాల శ్రీ రాజగోపాలకై కొమ్మటంచున్ మహిన్నించునీదండ కంబున్న తింజెప్పె.

Colophon :

నాపాకనాటన్ గడున్ మేటియౌ కావటూరన్ విరాజిల్లు వృద్ధాచలామాత్య పౌత్రుండు సత్సంస్కృతాంధ్రప్రబంధైకసందర్భలీలాకళాశారదామూర్తియౌ మూర్తి విద్వత్తనూజాతుఁడౌ రాఘవాఖ్యుండతిఖ్యాతి నాచంద్రతారార్కమై మించఁగాన్.

S. రాజగోపాలదండకము.

R. సమగ్రము. వ్రాఁతమంచిదే. తప్పులు లేవనవచ్చు. శైథిల్యము గలదు. 7–వ పత్రము తుదిభాగము గొంత గన్పట్టుటలేదు. గ్రంథపాతము స్వల్పము.

కర్త రాఘవాఖ్యుఁడు. తండ్రి మూర్తి. పితామహుఁడు వృద్ధాచలామాత్యుఁడు. దేశము పాకనాఁడు. గ్రామము కావటూరు.

The author Rāghava is the son of Mūrti and the grandson of Vṛddhācalamātya. He was a native of Kāvatūru in Pākanāḍu.

---

424. రామదండకము. (రాముండు.)

RĀMADANḌAKAMU. (Rāma.)

M. 152-a ; S—17×1⅛ ; L—6 ; ll. 4–6 ; G—150.

Beginning :

శ్రీరమ్యభాషాంధ్రదేశంబునంబుట్టి జుట్టాదిమగ్రామభాగంబునందాలికొండాన్వయారూఢ రామప్రభోద్దామవాణీగుణోల్లాసలాస్య ప్రధానామణియ్యాలికొండాన్వయగ్రామణీ రామభట్టాగ్రణీపుత్రరామన్న రామప్రసాదాపదాద్వైఖరీచిత్రకద్దండకారూఢ ధారాధరాకార కారాగృహద్వార శ్రీరోదకోదగ్రమండోదరీనాథ బందీకృతానేక గీర్వాణరాత్రించరాంతఃపురస్ఫారిణీబృందబృందావనానందసందోహసంచారచారుక్రియా,

End :

వినోదక్రియాజాతివార్తావిశేషంబులన్ మించునద్దండక.....వుద్దండకంబై ప్రసిద్ధింజెలంగన్ రంచించెన్ భళియ్యాలికొండాన్వయాంభోధిచంద్రుండు రాముండువిద్వత్కవీంద్రుల్ మహాసత్కవుల్ మెచ్చుగా రామరామాశ్రితంబై చెలంగన్ నమస్తే నమస్తే నమః.

Colophon : Nil.

R. సమగ్రము. వ్రాఁతచక్కనిది. తప్పులుగలవు. గ్రంథపాతశైథిల్యములుగన్పట్టు. దీననీదండకపత్రములుతలక్రిందుగానున్నవి. ఈప్రతికాదినిభాగవతమున్నది. ఈదండకవిలేఖరియిట్లువ్రాసియున్నాఁడు. "ప్రమాదిసంవత్సరఆషాఢశుద్ధ ౧౨లు అసకనూరి చెలువరంగప్పవ్రాశిన రామదండకంజాములోదండెబ్మాయకు వ్రాసియిచ్చినది."

The scribe's name is Asakanūri Celuva Raṅgappa. The author Rāma is the son of Ālikaṇḍa Rāmabhaṭṭu.

---

425. వెంకటపతిరాయలదండకము.

VEṄKAṬAPATIRĀYALADAṆḌAKAMU.

M. 403 ; S—14×1¼ ; L—14 ; ll.—5 ; G—224.

Beginning :

శ్రీమత్కళాపూర్ణచంద్రుండుచంద్రాసనామోహన శ్రీణవీణాంగదుండంగజాతాహితా ఈశ్వరాంభోజభూభామినీయామినీకామినీహారమందాకినీహారహీరప్రభాపూరసత్కీర్తి కర్పూరసంవాసనావాసితాశాంతరుండంతరంగానుషంగాధికశ్రీహరిధ్యానరుక్మాంగదక్ష్మాతలాధీశ్వరుండీశ్వరాంశావతారానుతారాతిభూపాలకోటీరకోటీరటద్రత్ననిర్యప్రభాపుంజరంజత్పదాంభోజుడంభో.

* * *

కర్ణాటసర్వంసహాసార్వభౌమాది రామక్షమామండలాఖండలాఖండవంశప్రతీపోదయాశ్రీదయారామభద్రుండు.

* * *

చిన్నశ్రీరంగరాజాత్మజాకారుసాక్షాన్మనోజుండు, శ్రీలక్షమాంబాతనూజుండు

రాజీవగేహవిహారోల్లసద్దృక్ప్రయోజుండుభావజ్ఞతాంభోజుడాజన్మరాజన్

మహావైభవశ్రీలచే పెద్దయా పెద్ద శ్రీవెంకటాద్రిక్షమాపాల పాంచాలుడంచద్విలాసంబునన్.

* * *

ఉజ్జ్వలద్గోలకొండాముచాముండు వాపండువాకొండపల్లి విజా రామగిల్లిపురీ రాట్కరీహృద్భరీకక్కరీబాహుదాభోగభాగర్వగర్వాంధసాహమ్మతీ ఆమహీమన్ మహామండు శాధీశ్వరుండీశ్వరాయత్త.

* * *

ఆత్రేయగోత్రుండుగోత్రాపవిత్రాతివిఖ్యాతచారిత్రుఁడా తిరుమలశ్రీమహారాయపుత్రుండునౌ వెంకటశ్రీమహారాయధాత్రీకళత్రుండు.

End:

శ్రీలక్ష్మమాంబామణీగర్భశుక్తిస్ఫురన్మౌక్తికమ్ముక్తావతారా జగన్మోహనాకార శ్రీవెంకటాధీశ్వరాగణ్యకారుణ్యనానాసముద్వేల వో వెంకటాద్రిక్షమాపాలపాంచాలమా బాలలీలాగతిన్ నీవు వాహ్యాళిగారాఁగనీ రూపురేఖావిలాసంబు వీక్షించి మోహించి యన్యంబు పేక్షించి కందర్పశాతాశుగక్రూరధారాచలద్వర్తమైయెత్వద్గుణాకర్ణనాయత్తమైయున్న నీచిత్తమత్తన్వి భాగ్యంబు వీక్షింపుమన్నన్ ప్రసన్నాంగుఁడై.

* * *

కందర్పకేళీవినోదంబులన్ చాల మెప్పించి చేతోభవద్రాజ్యసామ్రాజ్య మేలించియక్కన్యకున్ మక్కువన్ వాంఛితార్థంబులిప్పించి వేడ్కన్ చిరాయుస్థిరారోగ్యరేఖారమాజిష్ణుఁడై శాశ్వతైశ్వర్యవర్ధిష్ణుఁడై యొప్పెనిద్ధాత్రి నెల్లప్పుడున్.

Colophon: Nil.

S. వెంకటపతిరాయలదండకము.

R. సంపూర్ణము. వ్రాఁతచక్కనిది. తప్పులు లేకపోలేదు. శైథిల్యగ్రంథపాతములు గన్పట్టవు. గ్రంథనామముమాత్రము గ్రంథాదినిలిఖింపఁబడెగాని తత్కర్తృనామంబు గానరాదయ్యె.

This work of unknown authorship contains the history of Veṅkaṭapatirāyalu of Ātrēya Gōtra.

---

426. శాహరాజదండకము.

ŚĀHARĀJADAṆḌAKAMU.

M. 649-b; S—15×1¼; L—20; ll.—4; G—150.

Beginning:

శ్రీశంభుపాదాబ్జభృంగాయమానాంతరంగుండురంగకృపాపూర్ణనిర్ణిద్రలక్ష్మీ
కటాక్షప్రవేశామృతానేకనిత్యాంకుర......ద్రుండుభద్రాసనాధ్యాసిచోళ
క్షమాశాసితంజాపురీవాసిభూచక్రధౌరంధరీధిక్కరీభావభృన్నిర్జరేంద్రార్చిత
శ్రీపురీవాసత్యాగేశ్వరప్రేమపాత్రుండు.

*   *   *

శ్రీశాహభూపాలదేవేంద్రుఁడెంతేరహిన్.

End:

యేరీతినేరేయినారాజకందర్పునిన్ గూడుచందంబునూహించు...కేశ్వరుం
జేరియోరాజదేవేంద్ర యోరక్షణోపేంద్రయోయాటపాంచాలవోసత్కృపా
శీలవోదానసంతాన.

Colophon: Nil.

S. శాహరాజ దండకము.

R. అసమగ్రము. వ్రాఁతజిలుగు. తప్పులుగలవు. శైథిల్యముమెండు. గ్రంథపాతముగలదు. గ్రంథకర్త్రనామంబులుమృగ్యంబులు.దండకరూపంబుగానుండుటను, "శాహరాజ దండకము" అనుటయుక్తమనితోఁచెడిని.

This work appears to be Śāharājadaṇḍakamu, from its style and subject-matter. The name of the author is not to be found.

---

427. కీర్తనలు.

KIRTANALU.

B. 11652; S—16$\frac{8}{10}$×1½; L—40; ll.—4-5; G—500.

Beginning:

బేగడ. ఆది.

వలచినానుచాలా, వన్నెకాడాయీవేళ, సలలితగుణశీలా, తుళుజమహీ

పాలా॥అ॥ సామిమొక్కెనురా, చక్కెరమోవియ్యరా, కాముబారికితాళరా, గక్కునకౌఁగిలీరా.

End:

చోళభూపాలుండుసుగుణహారుండు, పాలితసుజనుఁడుపరమపావనుఁడు, పనువడితుళుజభూపాలుఁడారాజతనయుండు.

Colophon: Nil.

S. కీర్తనలు. దీనియందుఁజంద్రమౌళీశ్వరాదులమీఁదఁజెప్పఁబడినకీర్తనలుగూడఁగాననగును.

R. అసమగ్రము. వ్రాఁతయొకమాదిరిది. తప్పులుగలవు. గ్రంథపాతశైథిల్యములుగూడగన్పట్టును. గ్రంథకర్తృనామములుగానరావు. తెనుఁగుకీర్తనలేగాక భాషాంతరముల వ్రాయఁబడినకీర్తనలుగూడఁగలవు. ఇందలికీర్తనలుతాఱుమాఱుగనుసంసందర్భముగనున్నవి.

Songs: These songs are generally of unknown authorship and for the most part incomplete.

---

428. కీర్తనములు. (త్యాగరాజస్వామి.)

KIRTANAMULU. (Tyāgarājaswāmi.)

M. 693-a; S—14×1¼; L—8; ll.—6-7; G—150.

Beginning:

శ్రీసద్గురుచరణాభ్యాంనమః॥

చ॥ శతమఖులోకవంద్యగురుసద్గతిదెరిచక్రకీర్తిశర్మకున్
యతిలఘుసేవ్యనాశ్రితవరాస్పదభక్తజనానుమోదకున్
సతతముపస్తరాదిపదశాస్త్రపకారి? మురారినిందిరా
పతినిదలంచిలాస్యమతపద్ధతిజెప్పెదతాళమానముల్.

End:

రాగం. అఠాణ. ఆది.

రారారఘువీరాతోడురారా, అనుదినమునునినుమనసునకనుగొనిఆనందమామెదయాళో, సకలసుజనులుగొలుతుసన్నిసర్గనిశ్చలనామెదయాళో.

* * *

ధరను వెలయు త్యాగరాజసన్నుతతరముగానిఖనేవినవయ్యా.

Colophon : Nil.

R. సమగ్రముగాదు. వ్రాంతమంచిది. తప్పులుగలవు. శైథిల్యగ్రంథపాతములు గలవు. 47–49 పత్రములలో శివస్తోత్రముగాననగును.

---

429. క్షేత్రయపదములు.

KṢĒTRAYAPADAMULU.

B. 11522-c; S—$17\frac{3}{10}\times1\frac{4}{10}$; L—81; ll.—6; G—1100.

Beginning :

రాగం బిలహరి. ఆది.

నిత్యాలంభ్రమతీరదేకంచివరుదాడా నెలతపై మెలువాడె, రాకాయిందరిలో నిరాకరించియుండాగావిలునంపాలేదా నేతలపేలవాడు, దాని, సొలపుజూపులకే చొక్కియున్నాడు, నిల్పతావానిపాతిటినేనున్నాటలేకలిపోసినఉట్లోవంకలుజూచేవయ్యయ్యో.

End :

నీరుమీాదిగుబ్బగాదా కర్పూరజోతివలెకరగేదికాదా నారాయంటెయనరాదామంచిదారితెలిసిబట్టితెరియించరాదాచాయింకనైనమాటనమ్మి ఆదివెంకటేశ్వరుపాదములనెరనమ్మి సంకటములువిచ్చుకొమ్మిమంచి.

Colophon : Nil.

S. క్షేత్రయపదములు.

R. అసమగ్రము. వ్రాంతమంచిది. తప్పులుగలవు. గ్రంథపాతశైథిల్యములు లేవు. గ్రంథలిపిలోనీగ్రంథమువ్రాయఁబడియున్నది.

---

430. గౌరీకల్యాణము.

GAURĪKALYĀṆAMU.

B. 9476-a; S—$17\times1\frac{1}{2}$; L—20; ll.—7; G—300.

Beginning:

సకలకార్యములకు, కర్తలైనట్టి, గణనాయకులకొలుతూయెల్లకాలంబు, హిరణ్యగర్భమందుకోరిపుట్టినా, ఆదిసరస్వతినిఆత్మలోదలతు.

End:

రత్నమంటపములోని ముత్యాలు తెచ్చికుదురుగాపోసి తనకోపకూటనిలిపనిండు గంగాజలంనిలిపియుచ్చోటకుందనపుగెడియకడకందమరపెట్యాం గౌరికల్యాణ వైభోగమే, గెడియారచితములుగెడియలనుచును, సురగురులు ఇట్లనిరిసూర్య కులగురువు.

Colophon: Nil.

S. గౌరీకల్యాణము. దీనపలువిధములగు పెండ్లిసంబంధముగలపాటలుగానయ్యె.

R. సమగ్రము. వ్రాంతయొకమాదిరి. తప్పులతడక. శైథిల్యగ్రంథపాతములు లేవు.

---

431. త్యాగేశపదములు.

TYĀGĒŚAPADAMULU.

B. 11187; S—16×1½; L—185; H.—2-5; G—700.

Beginning:

తోడిరాగం. ఆదితాళం.

ఆరుదూరుజేసేదిమ్యారా, వారిజాక్షినినీవువసంత త్యాగేశా ॥ పల్లవి ॥ కలికి చూడలేదనికనులెర్రజేసేవు, తిలకించుహేతువుతెలియలేవు, కలయనీచెక్కిటి నెలకొనలజూచితే, వెలదికన్నుదమ్ములువెరవకయున్నె.

End:

బాలదయుకుపాత్రురాల, తెలియలేనిగోల, మిమ్మొదబాసితాళసుమ్మి, జాల మికజేసేదిమేల,మదనుకేళిచాలాకూడెదను, యీవేళత్యాగయ్య.

Colophon: Nil.

S. త్యాగేశపదములు. త్యాగేశ్వరునిమీందజెప్పంబడెను.

R. అసమగ్రము. వ్రాంతయొకరీతినున్నది. తప్పులుగలవు. శైథిల్యముగలదు. గ్రంథపాతములులేవు. ఇందుముఖపత్రమున "మహారాజసాహేబులవారు కావించినతెనుగుపదాలడాబు" అనియున్నది. గ్రంథాదినున్నసూచినిబట్టిజూడ 353 పదములు. అవిగ్రంథమునతాఱుమాఱుగనున్నవి.

432. త్యాగేశపదములు.

TYĀGĒŚAPADAMULU.

M. 175 ; S—$10\frac{7}{10}$×1 ; L—125 ; ll—2-4 ; G—800.

Beginning:

తోడి. ఆది.

ఆరుదూరుచేసేదిమేర, వారిజాక్షినినీవువసంతత్యాగేశ............బ్రజే సేవు, తిలకింపుహితవుతెలియలేవు, కలయనీ............దికన్నదమ్ములు, వెరవకయున్నె.

End:

తరమరగనిత్యాగధరణినాయకునెక్కి, వరుసఘనతయాడవచ్చునమ్మసరసి జముననుండిచల్లగవిలసిల్లు, తెరవకువిభుమాటతగడేదితగవా.

Colophon: Nil.

S. త్యాగేశపదములు.

R. అసమగ్రము. వ్రాతయొకమాదిరిది. తప్పులుగలవు. శైథిల్యమున్నది. గ్రంథ పాతములుగలవు. కవినామము తెలియదు.

---

433. త్యాగేశపదములు.

TYĀGĒŚAPADAMULU.

B. 11630 ; S—17×$1\frac{4}{10}$; L—13 ; ll—5 ; G—250.

Beginning:

అసావేరి. ఆదితాళం.

హృదయేశనీవురాంగానే, సుదినమాయను, సదయానె నిన్నుచూడగానె సంతోషమాయను ॥ పల్లవి ॥ కులుకుగుబ్బలుజీరగానె, కుశలమాయను, పలచనమోవ్యానగానె, భవ్యమాయనుసామి.

End:

బేగడ.

మ్రొక్కితిననిదెల్పవె, ముద్దులగుమ్మా, చక్కనిమాపల్లికొండ, సామికిరెండు చేతుల ॥ ప ॥ దుడుదుడునభోగాపు, పడుచులయింద్లాకు, విడువకనడచినవిభుని

పాదములకు. అలగియూరంపేత, బలిమినితో యుంగ, వెలదిచెక్కిలినొక్కి వేడుకొన్నా చేతికి. కల్లరిజడవేటుమాళినికనిపింప, మెల్లనెకూడినత్యాగపల్లి కొండసామికి.

Colophon : Nil.

S. త్యాగేశునిమీాదిపదములు.

R. అసమగ్రము. వ్రాంతచక్కనిదే. తప్పులుగలవు. శైథిల్యగ్రంథపాతములులేవు. కర్త తెలియదు.

---

434. నానావిధకీర్తనములు.

NĀNĀVIDHAKĪRTANAMULU.

M. 14 ; S—10×3¾ ; Sheets—128 ; ll.—16 ; G—1125.

Beginning :

కీర్తన. రాగం మెరుకలకాంభోది.

అహాహానీమహామహిమెలు ఆశ్చర్యమయ్యెనయా, నీసాహాయ్యమేకోరిన వారము, స్వామిమాప్రతాపరామఉా, అలనాడారావణునీఆరడించేచాలా.

End :

వింతదోచినామనసువేవిధములాయె, యింతిరోవిభుక్షేమమీావరకువిననైతి, ఎంతరాతజేసినదయోాయింతకుతాళియుభాది.

Colophon : Nil.

S. నానావిధకీర్తనములు. మధ్యమధ్యపద్యములుగూడఁగలవు.

R. అసమగ్రము. వ్రాంతమంచిది. తప్పులుగలవు. గ్రంథపాతములేదు. శైథిల్యము స్వల్పము. ఇదిదేవనాగరిలిపితో వ్రాయఁబడియున్నది.

This is a Paper Manuscript.

---

435. నానావిధకీర్తనములు.

NĀNĀVIDHAKĪRTANAMULU.

M. 42 ; S—10½×5 ; Sheets—50 ; ll.—18 ; G—300.

Beginning :

సరసముగాదికసఖియరో, సఖియము గాదికసఖియరోకరిగిరీ, వరదుడునాగుణ

మెరుగకతిరిగే ॥ ఆ ॥ పదరీవాదిడువచ్చి, పడకిల్లుజొచ్చితే, నిద్రలేవవలదని నెలతనీవనుమీా.

End:

అదిమిభుజమునుశిరముకుదియించి అణచుకొని సదమదపుసమరతుల పొదలి ఎంతోనిలిచితేఅదిరావిడు.

Colophon: Nil.

S. నానావిధకీర్తనములు. దీనవివిధములగు కాకితములమీాద ననేకవిధములగు కీర్తనములుగలవు.

R. అసమగ్రము. వ్రాతమంచిది. తప్పులుగలవు. గ్రంథపాతశైథిల్యములుగాన నగును. ఇవిదేవనాగరిలిపిలోగలవు.

This is a Paper Manuscript.

---

436. నానావిధకీర్తనములు.

NĀNĀVIDHAKĪRTANAMULU.

B. 11662; S—$12\frac{3}{10}\times1\frac{2}{10}$; L—27; ll.—4—6; G—400.

Beginning:

...లరత్నకాంతియువెలంగు తేజముచెంగలింప, సురాంగనామణులిచ్చుమంగళహార్తుల....ంగనాణెము ముంగరంతయుయిట్టులమోవిపైకదలంగజను లకపాంగదృష్టినిజూచికోర్కెలొసంగిపొంగెడులోకజనని.

End:

సకలవిద్యాఆది, పూజిత, సర్వోత్తమ తేన మోన మో. హాహింకంకణభూషణ, కింకణపదయుగకింకరపాలయశంకరనామా, కింకరామూంపాలయ త్యాగాధిరాజ, కింకరామూంపాలయ । త్యా.

Colophon: Nil.

S. వర్ణములు, కీర్తనలు మున్నగునవి.

R. అసమగ్రము. వ్రాతయొకతీరు. తప్పులున్నవి. శైథిల్యగ్రంథపాతములుమెండు.

---

437. నానావిధపదములు, కీర్తనలు.

NĀNĀVIDHAPADAMULU, KĪRTANALU.

B. 11661; S—17$\frac{2}{10}$×1; L—125; Il.—2-3; G—1100.

Beginning:

సామితోనీమనవిచెల్వగనేసకలమర్యాదలునడపించనే, వేడుకతోమీరెవరు తనకుసొగసువేగనాతోచెల్పవే.

*   *   *   *   *   *   *

సద్వృత్తమప్యజనయచ్ఛహాజత్కితింద్రం.

End:

వసంతభైరవి.

కన్నులకరవుదీరెనుకనుగొంటినిప్పుడు, మనసుచల్లనాయెను, మమతనాపై నుంచిపుడు ॥ ఎ ॥ తెలియనాకోర్కెలునేటికీడేరెను, సరసముగనాజన్మము సఫలమాయెనునాసామి.

*   *   *   త్యాగేశ్వరుని...............

Colophon: Nil.

S. నానావిధపదములు కీర్తనలు.

R. అసమగ్రము. వ్రాతరోత. తప్పులు నుండు. గ్రంథపాఠమస్వంతము. శైథిల్యముమిక్కుటము. పుస్తకముపేరుగానికర్తృనామముగానిలేదు. గ్రంథాదిని దీనియందలిపదములసూచిగూడనున్నది.

---

438. నానావిధపదములు, కీర్తనలు.

NĀNĀVIDHAPADAMULU, KĪRTANALU.

B. 11660; S—17½×$\frac{9}{10}$; L—102; Il.—2-4; G—700.

Beginning:

......రామకల్యాణరామ, సీతారామకోదండరామ,..........నందన, రాజశాహేంద్రమముబ్రోవుమీ,

*   *   *

రణిసరయూచాయ, దశరథేశుకుజాయు, పరివృతుడై మునిడాయ, వరుస యాగముశాయ.

* * *

వరుస సేతువగట్టి, విరివిలంకను, మట్టివికసిలినట్టి. అలఅతికాయుని...... వెల యునికుంభుని, వేగమేకుంభునిబలిమహాపార్శ్వని.

End :

మధ్యమావతి. తాళం.

యిటువలెపదరుచురటవే, కటకటకామినికాసంతతెలియక, కలికిపలుదెరపె కాంతునిపలుకెంపు, అలరు...కులుకుగబ్బిగుబ్బలకొన్నెలలనుజూచి, వెలదిని జడకొద్దివేయవేయమ్మా.

Colophon : Nil.

S. నానావిధపదములు, కీర్తనలు.

R. అసమగ్రము. వ్రాంతరోంత. తప్పులుకుప్పలు. గ్రంథపాతముమెండు. శైథిల్య మధికము. గ్రంథనామాదికముమృగ్యమయ్యెడి.

---

439. నానావిధగీతములు.

NĀNĀVIDHAGĪTAMULU.

M. 24; S—$12\frac{4}{5}\times1\frac{1}{5}$; L—3; ll.—6; G—160.

Beginning :

సీ॥ పరిమళగంధంబుబాగుగాసమకూర్చి, బంగారుగిన్నెలబరగనుంచి
కస్తూరిజవ్వాజిఘనకదంబపుపొడి, కమలపుదళుకులనమరగాంచి
కమనీయకస్తూరికర్పూరవీడియల్, పైడితాంబాలములపైనమర్చి
సాంబరాణియుపములుసంపేగనూనెలు,పంకతాపియుడరప్పన్కమ్మతగనొనర్చి.

End :

తే॥ పరసదాశివమూర్తిభూపరితకీర్తి, సాధుబహుతంత్రిశ్రీశివాజీంద్రమంత్రి.

Colophon : Nil.

S. నానావిధగీతములు.

R. అసమగ్రము. వ్రాంతయందమైనదే. తప్పులుకుప్పలు. శైథిల్యముకలదు. గ్రంథపాతములున్నవి. ఇయ్యదిగ్రంథలిపినున్నది.

440–441. నీతిపదములు.

NITIPADAMULU.

B. 11663; S—15×1$\frac{1}{10}$; L—11; ll.—3; G—35.

Beginning:

కేదారగౌళ. జంపె.

వేషతనమునవచ్చి, వట్టివగలేల, శేషభూషణుఁడైన, శివునితలంచకయూరకె పంచభూతములోను, పంచభూతములైన, చంచలక్రోధమవంచనాకృతులైన, వట్టిమాయలతగిలి, పంచవక్త్రునిభక్తిభజియింపలేరు.

End:

ముఖారి. ఆట.

భూలోకజనులకుముఖ్యమీనీతి, వేదములుశాస్త్రములు వెదకిచూచినగాని ॥ అ ॥ తల్లిదండ్రులభ...యాశదుఫలమిచ్చు, సరసవినయముతోను స్వామి సేవజేసితి, పరమేశ్వరుడుసకలభాగ్య......ఏక రాజేంద్రవినుతుని, భోసలకులదేవుని, చంద్రమౌళీశుతలచితె.

Colophon: Nil.

S. ఈశ్వరునిమీదికీర్తనలు. నీతిదాయకములు.

R. అసమగ్రము. వ్రాంతరోత. తప్పులుహెచ్చు. శైథిల్యముమెండు. గ్రంథపాతములుగలవు. మొదటియాకునసూచికలదు.

441. B. 11665 17$\frac{1}{2}$×1 14 అసమగ్రము.

---

442. నీతిపదములు.

NITIPADAMULU.

B. 11664; S—17$\frac{4}{10}$×1$\frac{1}{2}$; L—9; ll.—4; G—75.

Beginning:

కనడ. ఝంపె.

నీతిగలిగినయందు, నిత్యశ్రేయములువచ్చు, నీతియెభూషణము, నృపతులకు జరాజేంద్ర ॥ అ ॥ తనునమ్మియున్నట్టి, జనులబ్రోవగవలెను, ఘనముగశత్రు

వులఖండింపవలెను, అనయంబు పెద్దలనాదరింపగవలెను, వినయముగశివ భక్తి, మొనసిసేయగవలెను.

End:

ముఖారి. ఆటతాళం.

భూలోకజనులకు, ముఖ్యమీనీతి, వేలారుశాస్త్రములు, వెతకిచూచినగాని ॥ అ ॥ తల్లిదండ్రులభక్తి, దైవతగురుభక్తి, మెల్లపుకుజేసితి, ఈశ్వరుడు ఫలమిచ్చు, సరసవినయముతోన, స్వామిసేవజేసితి, పరగసామిసకలభాగ్యములనిచ్చును, తుళజేంద్రతనయైకరాజేంద్ర వినుతునిభో, సలకుల దేవుని, చంద్రమౌళీశునితలంచేది.

Colophon: Nil.

S. నీతిబోధించుపదములు.

R. అసమగ్రము. వ్రాంతచక్కనిదే. తప్పులుగలవు. శైథిల్యగ్రంథ పాతము లంతగాలేవు. నెం. 440 ప్రతియునిదియు నేకవిషయప్రతిపాదకములే.

---

443. పదములు.

PADAMULU.

B. 11643; S—11 $\frac{1}{10}$×1 $\frac{2}{10}$; L—86; ll.—1-8; G—1500.

Beginning:

విమలకునుకరధృతకమలకునుసంతతము, అమలకరుణానిధికి, కమలా...కు, కమలాక్షనుతునికికమలార్చితునికి, కమలాపురీశత్యాగేశునికి.

End:

చుక్కలరాయనిమొక్కవకాంకల, సొక్కెనెనామేను, మిక్కిలిదయతోనీ పక్కనుజేర్చినా, అక్కదీర్చుమనితోడితేవే, దక్కనేపుతెమ్మెరచిక్కులతగిలి నాను, వొక్కతనుండలేనే, చక్కేరమోవ్యాన, పుక్కిటివిడెమియ్య, బుక్క బూసిత్యాగముక్కంటినితేవే.

Colophon: Nil.

S. పదములు. దీనత్యాగరాజుమీందిపదములుగలవు.

R. సమగ్రముగాదు. వ్రాంతమంచిదే. తప్పులుగలవు. గ్రంథపాతశైథిల్యములుం జూపట్టు.

444–445. పదములు.

PADAMULU.

B. 11606-a ; S—14$\frac{8}{10}$×1$\frac{1}{10}$; L—78 ; ll.—4–5 ; G—900.

Beginning :

రాగం కాంభోది. తాళం ఆట.

ఎవ్వరైబోధించినవేమిమన, నీయుజాలవేనాసామి ॥ ఆ ॥

End :

సీతోదకం, వనజోఅభసన్నుతిహిమపుత్రుకా వినునిద్యోఖపాదముసమ్మితిని, యిన వంశమునఉదయించినసంమనిసన్ను వేగమేబ్రోవుహరీ.

Colophon : Nil.

R. అసమగ్రము. వ్రాతమంచిదే. తప్పులుగలవు. గ్రంథపాతశైథిల్యములుగలవు. ఈప్రతిదితుదినిఆంధ్రనామసంగ్రహైకదేశము, మరాటీగీతములు, సంస్కృత స్తోత్రమునుగాననగును.

445. B. 11605 17$\frac{4}{10}$×1$\frac{4}{10}$ 17 అసమగ్రము.

---

446. పదములు.

PADAMULU.

B. 11641 ; S—17×1$\frac{6}{10}$; L—75 ; ll.—3–5 ; G—750.

Beginning :

శ్రేయస్సంపత్ప్రదాతారం, పార్వతీశంకరప్రియం
సర్వవిఘ్నహరందేవం, యేకేంద్రనుతమాశ్రయే.

* * *

End :

సరసయేకేంద్రవినుతసామిమనోహర.

* * *

చక్కెరమోవిమూననిచ్చి, గ్రక్కునసన్నుకౌగిలించికలికిరోయెంతోలాలించెనమ్మ.

Colophon : Nil.

S. పదములు.

R. అసమగ్రము. వ్రాఁతమంచిది. తప్పులులేకపోలేదు. శైథిల్యమధికము. గ్రంథపాతముంజూపట్టు. దీనమరాటీపదములుగూడమధ్యమధ్యగన్పట్టెడి.

---

447. పదములు.

PADAMULU.

B. 11647; S—17 $\frac{8}{10}$×1$\frac{1}{10}$; L—73; ll.—2-3; G—650.

Beginning:

భైరవి. ఆది.

కన్నులపండుగాయెను, నిన్నుజూడగాకన్నులపండుగాయెరా, ఘనుఁడశ్రీతుళజ భూప ॥ అ ॥ చిన్నెలన్నియుంజూచి, చాలమోహించి, యున్నానుకరుణిం చుమిరా, సన్నుతకీర్తివిశాలా.

End:

ధగాశ్రీ. ఆట.

ఖేలెసఖేహామసబమీాల, యేకరాజవినుత, తుళజరాజ.................
అవురఅరగజ, రభరలె, పునపరడాలతబహుతఆనంద.................
దీపాంబికానంద, తుళజరాజజీమా, బహుతఆనందనూ.

Colophon: Nil.

S. పదములు. దీపాంబికానందనుఁడగుశరభోజీమహారాజుమీఁదగూర్పఁబడె.

R. అసమగ్రము. వ్రాఁతయొకమాదరి. తప్పులుకుప్పలు. శైథిల్యముకలదు. గ్రంథపాతములుగలవు. తుదిరెండాకులుసంగోరునశించినవి. ఇందుమహారాష్ట్రిపదములుకూడఁగలవు.

---

448. పదములు.

PADAMULU.

B. 11638; S—14½×$\frac{9}{10}$; L—68; ll—4-5; G—600.

Beginning:

మంగళకౌశిక. ఝంపెతాళం.

జయమంగళం, సదాశుభమంగళం ॥పల్లవి॥ మంగళముశ్రీపతిసమానశౌర్యు నికిజయ, మంగళముకీర్తిలసమానునికిని, మంగళమువిబుధగురుమహనీయ మతికిజయ, మంగళముశరభోజమనుజపతికి.

End:

పాయకగందవడినాపైనివేయకు మొక్కె, మాయత్తకోపగత్తెరా గిరిరాజకవి నుతశరభోజినృపాసన్ను, మరుని కేళిగూడ వేరా.

Colophon: Nil.

S. పదములు. శరభోజీనృపాలుమీఁదఁజెప్పఁబడినపదములుదీనఁగలువు. గ్రంథాది నియీపదములసూచియీయఁబడెను.

R. అసమగ్రము. వ్రాఁతమంచిది. తప్పులుగలవు. గ్రంథపాతశైథిల్యములుగలవు. గిరిరాజనుతయనుటచేగిరిరాజు, ఈపదములకు రచయితయగునేమోయని తోఁచుచున్నది.

---

449. పదములు.

PADAMULU.

B. 11636; S.—18×1½; L—56; ll.—4–5; G—900.

Beginning:

చేరరాకురా శాహరాజేంద్రా చేరరాకురా, చేరరాకురా చెలువుడయిపుడు మావారుచూడబోయేరు, చూచితేయింటిదారిగారానియ్యరు, మగనివద్ద చేరివుండనియ్యరు, ఈమాటలువూరికిబోనియ్యరు, ॥నీకుమొక్కె॥

End:

నింద్యావార్తలుయిందూ, గిరిరాజనుతుండుఅందముగకూ...డుండేదందూ, త్యాగేశుండూదందానాలుజేసేదిందు, నేనరూన మోవివిందూచేసేదియెందు, వేమారలయించేదిందూ.

Colophon: Nil.

S. పాటలు. దీనశాహరాజుమీఁదఁజేయఁబడినపదములుగలవు.

R. అసమగ్రము. వ్రాఁతమంచిదే. తప్పులుగలవు. గ్రంథపాతశైథిల్యములుసూపట్టు. గిరిరాజనుతుఁడనుటచేగిరిరాజీపదములకుఁగర్తగానోపు.

---

450. పదములు.

PADAMULU.

B. 11644; S—10$\frac{9}{10}$×$\frac{9}{10}$; L—51; ll.—3; G—300.

Beginning :

రారాకోరికలీరా, యేరాత్యాగేశయికతాళలేరా, చక్కెరమోవిఆనుకోరా సామిగనీకుమొక్కెరా, మక్కువనెనీకువెరమనసిచ్చిమాటాడవేరా, వలపు ముమ్మరమాయెచాల, వనితలతోనేనుబాల, చెలువుడయాచలమ్యాచకొ మ్మనను గారిమ్రోల.

End :

సామినిజూచిసిగ్గులజెందిరి, తీవిగాయిదితెలియకవింతగావీనికూడేమని, పరగ నాసించివచ్చిననీబుద్ధి, బంగారుగావలదయిపుడు.

Colophon : Nil.

S. పదములు. ఇవి త్యాగేశుఁడను నీశ్వరుస్తుతికొఱకుఁ జేయఁబడినవి.

R. అసమగ్రము. వ్రాఁతమంచిది. తప్పులుగలవు. గ్రంథపాతశైథిల్యములు లేక పోలేదు. త్యాగేశుపదములను పేరుదీనికియుక్తముగానోపు.

---

451. పదములు.

PADAMULU.

B. 11634-a ; S—$17\frac{2}{10}\times1\frac{1}{10}$; L—34 ; ll.—4 ; G—350.

Beginning :

బేగడ.

ఏమనినుతియింతువానినేర్పునాపైదయకోమలినేసవతినాథునివద్దకూర్చుండ జేసినవగ ॥పల్లవి॥

End :

పదయుఁడ గిరిరాజనుతనీరొమ్మున చెదరినగంధఅందముమదమున శాహేంద్ర ముఁగుదనుగూడినచందము.

Colophon : Nil.

S. పదములు. శాహేంద్రునిమీఁదఁ జెప్పఁబడినపదములుదీనఁగలవు.

R. అసమగ్రము. వ్రాఁతమంచిదే. తప్పులు పెక్కు. గ్రంథపాతశైథిల్యములుగలవు.

---

452. పదములు.

PADAMULU.

B. 11640 ; S—$14\frac{3}{10}\times1\frac{3}{10}$; L—30 ; ll—6-9 ; G—800.

Beginning :

ముఖారి. ధ్రువతాళము.

సతికడునేర్పునకత జెప్పవెరగొప్పపతివ్రాకొనకయున్న ...మువేరే, సతిపైన
నలిగిచయ్యనవ్వలి మోమైఅతి వెబలుకకున్న అలిగెనాతఁడును ॥పల్లవి॥

End :

కస్తూరిరంగడుశయ్యపై ననురతులకలసియలిగినాడని, మస్తుమీరిహనిమీంది
యాలపదముమాటికిశ్రుతిమీటుకొంటపాడుకొంటిఉండెనంటయింట.

Colophon : Nil.

S. పదములు.

R. అసమగ్రము. తప్పులుగలవు. వ్రాఁతమంచిది. శైథిల్యగ్రంథపాతములు
మెండు.

---

453. పదములు.

PADAMULU.

M. 136 ; S—$14\frac{8}{10} \times 1\frac{2}{10}$; L—22 ; ll.—4–5 ; G—440.

Beginning :

సీ॥ చేరియింకొకసారిచిన్నారినెమ్మోము, కన్నులుచల్లగాకందునోకొ
తెలియనింకొకసారితియ్యనిపలుకులు, వీనులవిందుగావిందునోకొ
కదసియింకొకసారికండచక్కెరమోవి, కమ్మతేనియలానకందునోకొ.

End :

గుబ్బలంటగ నీవుకులుకులాండి, యెన్నిమాయలుజేసెవుయింతలోన, చాలు
నికనైనదయతోనసరసజేరి, వేగమమరునికేళినలయించివేడ్కమించి, ముద
మునచెలంగియేలవె మోహనాంగి.

Colophon : Nil.

S. పదములు.

R. అసమగ్రము. వ్రాఁతయందమైనదే. తప్పులులేవు. మంచిప్రతి.

---

454. పదములు.

PADAMULU.

M. 482-a ; S—$10\frac{1}{4} \times 1\frac{1}{8}$; L.—11 ; ll.—3–5 ; G—150.

Beginning:

కావేరి. ఆటతాళం.

నీమనసురానేరనానేనూ, నామీదకోపమేమీ, నాసామిగోవిందధీరా ॥ప॥
చెలువుడానీవుదయచేసియింటికిరాక,అలయింతిమాటవిని,అలయింతువటరా.

End:

భక్తులరక్షింతుననిపంతగించిన, కొమ్మాంతంజేశునిసామ్మా, వృషభవాహనుం
డైనశ్రీతంజేశుఅర్ధనారీశువమ్మానమ్మినదానవమ్మా, కడతేర్చుకొమ్మా.

* * *

నీకుతగినదానినైనకౌగిలించినీపవదలిచితే, ఆనాటివలగుడలేదమ్మా.

Colophon: Nil.

S. పదములు. దీనవివిధములగుపదములుగాననగును.

R. అసమగ్రము.వ్రాంతయొకమాదిరిది.తప్పులుగలవు. గ్రంథపాత్రశైథిల్యములుం జూపట్టు. ఈగ్రంథము పేరుగానికర్త పేరుగానిదీనంగానరాదు. ఈప్రతిలో మొదటిదిమురాటీనాటకము.

---

455. పదములు.

PADAMULU.

B. 11521-f; S—$16\frac{2}{10}\times1\frac{3}{10}$; L—2; ll.—16; G—30.

Beginning:

రాగం ఆరభి. ఆది.

చాలాకల్లలాడుకొంట, సౌఖ్యమేమిరా, కాలమ్ముబలుమాటనిల్చునుకల్యాణరామనీతో.

End:

కరుణతోధృవునికెదుటనిలిచినకథ విన్నానార్యాసురరిపుతనయునికైనరమృగముజూచినవేమయ్యా మరచియున్న వనచరునిబ్రోచియున్న మహిమ దెలుపవయ్యాధరను వెలయుత్యాగరాజనుతతరముగానికనేలిననయ్యా.

Colophon: Nil.

S. పదములు.

R. అసమగ్రము వ్రాఁతచక్కనిది. తప్పులుగలవు. గ్రంథపాతశైథిల్యములు గలవు. ఇది గ్రంథలిపిలోనున్నది. దీనఁగొన్ని సంస్కృతగ్రంథములుగలవు.

---

456. పదములు, కీర్తనములు.

PADAMULU, KIRTANAMULU.

B. 11648; S—18×1; L—139; ll.—2-4; G—600.

Beginning:

మంగళకౌశిక. ఆది.

మంచమెక్కవావడిగలేరా, పోరోరి, కొంచించకగుదికట్లుమించెనవనీత చోర ॥ ప ॥ పుట్టచెండులనుసరిబోలిననాపాలిండ్లను, పట్టితివికోరికెలుపాలించితివి, చెట్టబట్టికౌగిటనుచేర్చితివియికమీఁదరట్టుకాయకమొక్కరారాధికనేకానటరా.

End:

కోడెగారమ్మనుచునేనుకొసరిపిలిచితినంటూ, తరుణులతోనవ్వుకొంటూత్యాగేశుతిరుణాళ్లచూచి, మరలి......మునస్వరదివసియింపగానిచూచివోర్వలేక పీను, గరిమెచిదంబరేశునితోకలసిమెలసిన్నంటినంటూ.

Colophon: Nil.

S. పదములుకీర్తనలు. దీనవిష్ణుమూర్తి, త్యాగేశుఁడు అనుదైవములమీఁదఁ జెప్పఁబడినపదములుగలవు.

R. అసమగ్రము. వ్రాఁతకోఁత. తప్పులుగలవు. గ్రంథపాతశైథిల్యములుసూపట్టు. దీనియందు తెనుఁగుపదములేగాక మరాటీ, అఱవము అనుభాషలయందుఁ జేయఁబడినపదములునుగాననగు. గ్రంథకర్తృనామముగ్రంథనామముదీనఁగ న్పట్టుటలేదు.

---

457. పదములు, కీర్తనలు.

PADAMULU, KIRTANALU.

B. 11646; S—15$\frac{9}{10}$×1; L—135; ll—3; G—1100.

Beginning :

పదరినన్నంటరాకురంగ,పదివేలుదండాలునీకు, మూకు, ॥పల్లవి, పదం॥, నావల్ల నేరమిన్నాళ్లు, నమ్మితిరంగ, నిగజబొల్లునేవళమిమంటేనమలేవు, నీళ్లునీచేయి బలుసుముల్లు, ॥పదరి॥ దీపాళినుంటిమోరలుబెట్టి, తెస్తివినేటిబురుసాబట్ట, చూపిమోపినన్నదిదిట్ట, నీపాదమూననేనదిముట్ట.

End :

మగరాలమేడపై, నిన్నమూపటివేళమొగడునేనుకూడుకో, సోడాలాడగాతన సుదతివానికితావితొగబంతివొసంగపానెమేబలిమిమేమే, రామె, కస్తూరిరంగడుశయ్యపై.

Colophon : Nil.

S. పదములు, కీర్తనలు.

R. అసమగ్రము. వ్రాంతమంచిది. తప్పులుపెక్కు. గ్రంథపాతశైథిల్యములున్నవి.

---

458. పదములు, కీర్తనములు.

PADAMULU, KIRTANAMULU.

B. 11639; S—17$\frac{4}{10}$×1$\frac{6}{10}$; L—17; ll.—4–6; G—230.

Beginning :

కాపి. ఆది.

పాలయమాంసతతం, శ్రీగణనాథాపాలయమాంసతతం, మూషకవాహన మోదకహస్త,సకలవిఘ్నహరసిద్ధిబుద్ధీశ, తుళజేంద్రపూజితయోకేంద్రసన్నుత, నిత్యోత్సవదాయక, శ్రీగణనాయక.

* * *

End :

......చంద్రమౌళీశ్వరుఁడు, పరగపుత్రపౌత్రులభాగ్యములిచ్చును.

Colophon : Nil.

S. పదములుమఱియుకీర్తనలు. ఇవిమహారాష్ట్రప్రభువులమీఁదచేయఁబడినవి.

R. అసమగ్రము. వ్రాఁతమంచిది. తప్పులుగలవు గ్రంథపాతముగలదు. శైథిల్యము

గానవగును. ఈ గ్రంథము మొదటఁగొన్ని కీర్తనలు సంస్కృతమున, కొన్ని మహారాష్ట్రమున, నున్నవి. తరువాతఁ దెలుఁగున వ్రాయఁబడినవిగానవగును.

459. పదములు, కీర్తనలు.

PADAMULU, KIRTANALU.

B. 11657; S—$19\frac{4}{10}\times1\frac{6}{10}$; L.—14; ll.—6; G—350.

Beginning:

కేదారగౌళ. త్రిపుటతాళం.

సంకీర్తన, వనితరోవానిమన సేలాగనుటకుకనుసన్న చేసిరమ్మనియంటినే, మనసిక మొగమిచ్చినను జూచినవ్వి, దాని వెను వెంటబోయె నేమనవచ్చునే ॥పల్లవి॥

End:

గ్రక్కునవిన్నుకనుకొంటేనుకడు తానే,ముందెపై కొనునుఅక్కరతోనిన్నుదగ్గరునప్పుడె, మెట్టితానెగరుగును, చక్కనిఅలమేలుమంగసరగునశ్రీవెంకటేశా, చిక్కినకౌఁగిటిలోనచిత్తపరమశమౌను. యీసంకీర్తనయింతే. ఆటతాళం, మధ్యమావతి. యిదిసంకీర్తన.

Colophon: Nil.

S. పదములు, కీర్తనలు.

R. అసమగ్రము. వ్రాఁతచక్కనిది. తప్పులులేకపోలేదు. గ్రంథపాత్రశైథిల్యములు గానవగు. గ్రంథనామముగానికర్తృనామముగానికానుపింపదు.

460–461. పాటలు.

PĀṬALU.

M. 694; S—$15\frac{1}{2}\times1\frac{1}{4}$; L—40; ll.—3–4; G—250.

Beginning:

సకలకార్యమ్ములకుకర్తలైనట్టి, గణనాయకులగొల్తునెల్లకాలంబు.

*　　*　　*

అవుపాసనపాటలు.

గౌరికల్యాణవైభోగమే, గౌరికల్యాణవైభోగమే, కోడీకశ్రీమంతకోడీకంకణమ్మా, కొమరూడూశ్రీగంగాస్నానమ్ముచేసే.

End:

వీథులలో మాపదినా, యింతవింతవింతనాట్యమాడా, మూసినతలుపులు మూసినటులుండాగ, మూర్తముచేసిరివియ్యాలవారు.

* * *

నానావిచిత్రమేకొమ్మావారినడతకుసరిరాదమ్మా, గుణమేమిచేసునేకొమ్మా అంగడిలోమాపదినా, యింతవింతవింతజేరమాడ.

Colophon: Nil.

S. పాటలు. దీనపెండ్లిపాటలు, అవుపాసనపాటలు, పరియాచకంపాటలువగైరా పెక్కువిధములగుపాటలుగాననగు.

R. సమగ్రము. వ్రాంతయొకమాదిరిది. తప్పులుగలవు. గ్రంథపాతముగలదు. శైథిల్యముగనుపట్టెడి. ఆయాపాటలు సమగ్రముగానున్నట్లుతోంచదు. గ్రంథకర్తృనామములేదు. ఈగ్రంథాంతమునవివాహచక్రమను పేరనొకచక్రము, కొన్నిశ్లోకములుఁవ్రాయఁబడినవి. మఱియు :—

" తీక్ష్ణేతీక్ష్ణేనిర్మలేబ్రహ్మబృందో బృందేబృందేతత్వచింతానువాదః ।
వాదేవాదేజాయతేబ్రహ్మబోధో బోధేబోధేభాసతేచంద్రచూడః ॥ "

461. M. 454 16×1 20 అసమగ్రము.

R. ఇందుజోలపాటలు, కార్తవీర్యార్జునకవచము, కృష్ణునిమీదిపాటలుమున్నగునవికలవు. పత్రసంఖ్యతొంబమాబుగానున్నది. ముఖపత్రముననానావిధపద్యములనునామమీయఁబడె.

---

462. పాటలు.

PĀṬALU.

B. 11605-b; S—$17\frac{4}{10}\times1\frac{4}{10}$; L—5; ll.—5-6; G—100.

Beginning:

చెలికత్తె.

పరిమెళగంధంబుబాగుగాసమకూర్చి, బంగారుగిన్నెలబరగనించి, కస్తురిజవ్వాదికనకగంధపుపొడి, కమలపుదవ్వకులానమరగాంచి, కమనీయకస్తూరిగర్పూరవీటికల్, బైళ్లితాంబాళంబుపైనమర్చి.

End :

నామెదురాడవచ్చేదినీతిగాదె, రచ్చలకుదోనసూపేవుముద్దుకొంగ, విభుని యింటిలోదాంచి తేవిందునటవే.

Colophon : Nil.

S. పాటలు. దీననాటకపాటలు, వేషములువర్ణరాగాలుగలవు.

R. అసమగ్రము. వ్రాంతమాంచిది. తప్పులుగలవు. గ్రంథపాతశైథిల్యములు లేవు. ఇదిగ్రంథలిపిలోనున్నది.

463. రుక్మాంగదచరిత్రము.

RUKMAṄGADACARITAMU.

B. 11623-d; S—15½×1$\frac{1}{10}$; L—10; II.—3—5; G—100;

Beginning :

ద్వి॥ అవనీశుండైనరుక్మాంగదాధిపుండు, వినరించినట్టియీవిధము చెల్పెదను దశమినాడేకభుక్తంబుగావించె, అసమానమునసయీహరివాసరమున ఓదనంబులులేకయుపవాసముండి, ద్వాదశినాడన్నదానంబు జేసి.

End :

అజునిపతిగాను సేయువేదాంతవేద్య, ఆదిఅంతము లేనట్టిఅప్రమేయ ధన్యురాలనుగావింపుతత్వనిలయ । దాస । మ్మినాను.

Colophon : Nil.

S. రుక్మాంగదచరితము.

R. అసమగ్రము. వ్రాంతమాంచిది. తప్పులుగలవు. గ్రంథపాతశైథిల్యములు లేవు. ఇదిగ్రంథలిపిలోనున్నది.

464. వర్ణములు, గీతములు.

VARṆAMULU, GITAMULU.

B. 11612; S—13$\frac{2}{10}$×1$\frac{2}{10}$; L—15; II.—4-5; G—250.

Beginning :

రూపమునమన్మథుండవేరా, శిబికర్ణులనింపుచుఉదారా, సరసస్సుగుణాతకవితా

............సమగంభీరా, రణనిపుణవిజయబలశూరా, ప్రతాపసింహేం ద్రకుమారా.........

End:

దిన్నదిత్తాదికితాత్తై, ధణ, ఝుణు, ద్ధిమి, దిన్నదితాదికితాత్తై, ధణ, ఝునుం, ధిమి, దిన్నదిత్తాదికితాత్తై । త్తై.

Colophon: Nil.

S. వర్ణములు, గీతములు.

R. అసమగ్రము. వ్రాంతచక్కనిది. తప్పులులేవు. గ్రంథపాతములుహెచ్చు. శైథిల్యముమెండు.

---

465. వెంకటేశపదములు.

VEṄKATĒŚAPADAMULU.

B. 11658; S—$19\frac{1}{10}\times1\frac{6}{10}$; L—88; ll.—3; G—550.

Beginning:

శ్రీరస్తు. కేదారగౌళ. త్రిపుటతాళము. సంకీర్తన.

వనితరోనెవానిమనసెల్లకనుటకు, కనుసన్నజేసిరమ్మనియంటినె, మనసీకమొ గమిచ్చిననుజూచినవ్విదానివెనువెంటబోయెనేమనవచ్చునె ॥ పల్లవి ॥

End:

కూరిమివాండింౘుౘాంగాకొంకకనావాడిగోళ్ల, జీరలుగానొడలెల్లజీ...... మ్ముచుజేరి, ధీరతవెంకటగిరిదేవుండైనవానికి, నానేరుపల్లాజూపకనానెగు లేలతీరునె, అయ్యయొ.

Colophon: Nil.

S. వెంకటేశపదములు.

R. సమగ్రము. వ్రాంతమిక్కిలిచక్కనిది. తప్పులులేకపోలేదు. శైథిల్యముకలదు. గ్రంథపాతములులేవు.

---

466. వెంకటేశపదములు.

VEṄKATĒŚAPADAMULU.

M. 174; S—$16\times1\frac{3}{5}$; L—57; ll.—3-5; G—800

Beginning:

సారంగ. ఆదితాళం.

కోరినప్పుడె కాంతుని తెచ్చెనని కోమలి నమ్మి తె స్తివి, వారిజనాభుండై నవర వెంక టేశుని, వాలాయముగ వానివిడిదికి తేవాల.

End:

త్యాగశింగ పెరుమాళ్ల దేవా, బాగుగా శాహేంద్రవినుతా, భోగముమీరి నీకు అందు, వేగ మెయిందు వచ్చిన దె భాగ్యమాయను.

Colophon: Nil.

S. పదములు. ౧౧౧.

R. అసమగ్రము. తప్పులుగలవు. వ్రాంతచక్కని దే. శైథిల్యగ్రంథపాతములు లేవు. ముఖపత్రమున నిట్లున్నది. "శాహమహారాజుకవిత్వం, పదాలు తెనుఁగులిపినా మయ్యే వ్రాశింది. ఆకులు ౨౦౪. ఇని నెలఆశ ౮ జిలు కాదు ౧౪ తేది ప్రవేశం."

---

467. వెంకటేశపదములు.

VEṄKATĒŚAPADAMULU.

M. 40; S—10×4½; Sheets—20; ll.—5-8; G—225.

Beginning:

యమునాకల్యాణి. ఆది.

తెలియా జెప్పరమ్మా నా చెలువునికి మీరైననూ తెలియా, చెలిమితో వచ్చిన నన్ను చెయిబట్టినసామి మామా చెలు వెంకటేశ్వరుడు చెలము జేసుకఉన్నాడు తెలియ.

End:

ఆదిమూలమని కరియనరక్షించిన వేదవినుతుడు చెలువ వెంకటేశ్వరుని, సోదరైనమంచి, శుకవాణీమీనాంబ, నీదు చిత్తము నాదు భాగ్యమనిన్ను గొలిచి నానమ్మా.

Colophon: Nil.

S. వెంకటేశపదములు.

R. సమగ్రము. వ్రాంతమంచిది. తప్పులుగలవు. గ్రంథపాతశైథిల్యములు లేవు. ఇది దేవనాగరిలిపిలో వ్రాయఁబడియున్నది.

This is a Paper Manuscript.

---

468. శాహజీయము.

ŚAHAJĪYAMU.

B. 11628. S—18×1$\frac{1}{10}$; L—30; ll.—2-3; G—350.

Beginning:

నిన్నునమ్మినదానగాన, సామినిజమునాదుకన్నులాన, న, చిన్ననాటిచందాన, నిన్ను, చెనకుచుమడుపందుకొన, ఆనాటిదయనీకులేదా, చాలు, అవురనీకునా తోవాద, యిమానమునీసొమ్ముగాద, నా, మాటనీకువినరాదా.

End:

యిందుకుయింతియేమందు......సఖియారో, కందర్పవెతలాను బొందించి నన్నెంత, కొంచపరిచెనె, మేలుమీరనన్నేలుకొన్న శ్రీచోళనాథుడుయాల యెంచక, పాలుమాలిఅల్లబాలానుగూడినన్నేలాడు, చొక్కనాథపాలా శాహేంద్రుండు, కొంచపరిచెనె, మంచివాండనియెంచివుంటినెచంచలనేత్రి.

Colophon: Nil.

S. శాహజీయము.

R. అసమగ్రము. వ్రాంతయొకవిధము. తప్పులతడక. శైథిల్యగ్రంథపాతములులేవు. గ్రంథకర్తృనామముగానరాదు. గ్రంథనామముని ర్దేశింపఁబడియుండలేదు.

---

469. శాహజీయము.

ŚAHAJĪYAMU.

B. 11635; S—16×1$\frac{6}{10}$; L—7; ll.—4; G—50.

Beginning:

సకలశుభమంగళంజయమంగళం ॥ ప ॥ మంగళంతుళుజమహీ, పాలచంద్రునికి జయ, మంగళంభూలోకదేవేంద్రునికిని ॥ అ ॥ ధన్యునికిజయకలిత, జన్యునికి, సరససా, జన్యునికినీదీపాంబజన్యునికినీ, మాన్యునికికలితధన, ధాన్యునికి శ్రితశైల, కన్యునికిరాజరాజన్యునికిని.

End :

సురటి. ఝంపె.

పరరాజవరులెల్ల, పారగనుభీతిల్లి శరణాగతులనెల్లకరుణింపుచు, యిరవొంద ఏకరాజేంద్రవినుతుండుచోళ, ధరణిపాలక, తుళజనరపాలుండువేడ్క.

Colophon : Nil.

S. శాహరాజుమీఁదిపదములు.

R. అసమగ్రము. వ్రాఁతయొకవిధము. తప్పులుగలవు. శైథిల్యగ్రంథపాతములు లేవు. గ్రంథకర్తృనామము తెలియదు. గ్రంథనామముకూడనిదమిత్థమని నిర్దేశింపఁబడియుండలేదు.

---

470. శాహరాజసాహిత్యము.

ŚĀHARĀJASĀHITYAMU.

B. 11627 ; S—17×1$\frac{1}{10}$; L—75 ; ll.—2-3 ; G—500.

Beginning :

యింతకవశెకితేలంతబలముకలదనెడింతైనా తెలియవశే..........మనసు నవకటిమాటలవకటియా, * * *

పొసగగముస్నల్లపూర్ణేందువదనకై, దెసతప్పిచేకొన్నదనముచేరిచెను.

End :

మగువాతగవావగలుజేసేదిమేర, మగువానాతోయింతనగవానన్నెంచేది, తగవాయిందుకునేవగవయింతలోబిగువ, పలుకవేలనీకలుక, చెరకువిలు కాండుశరముల, చిలుకనామేనులుక, కలికి, చిలుకలుపలికి, నాను......

Colophon : Nil.

S. శాహరాజసాహిత్యము.

R. అసమగ్రము. వ్రాఁతయొకమాదిరిది. తప్పులుగలవు. గ్రంథపాతశైథిల్యములు సూపట్టు. గ్రంథమునగ్రంథతత్కర్తృనామంబులుమృగ్యంబులు. త్యాగరాజు పేరుమాత్రముపలుమారునిర్దేశింపఁబడినది.

---

471. శృంగారపదములు.

ŚṚṄGĀRAPADAMULU.

B. 11632; S—$15\frac{7}{10}$×$1\frac{1}{2}$; L—29; ll—3-4; G—348.

Beginning

మధ్యమావతి, ఆది.

సామిరారా, నేనీకు మొక్కే, సామీరారా, సామిరారాభోసలశ్రీ, శరభోజి రాజేంద్ర ॥ అ ॥ వలచినదాననురా, వలపునిలుపలేరా, వలరాయనిబారికి, వశముగాదు తాళరా.

End:

మంగళం భూలోకదేవేంద్రునకు, మంగళం తుళజన్నృపాలునకు, మంగళంయే కేంద్రవినుతునకు, మంగళంచంద్రమౌళీశ్వరభక్తునకు.

Colophon: Nil.

S. శృంగారపదములు. దీనశరభరాజు, శాహరాజు, తుళజరాజు అనువారల మీఁదఁజేయఁబడిన పదములుగాననగు.

R. సమగ్రము. వ్రాఁతమంచిదే. తప్పులుకుప్పలు. శైథిల్యగ్రంథపాతములుగలవు. గ్రంథాదినిదీసనున్న పదములసూచీపత్రము చూపఁబడెను.

---

472. స్వరజతి.

SVARAJATI.

B. 11605-c; S—$14\frac{1}{10}$×$1\frac{1}{10}$; L—65; ll.—4-5; G—800.

Beginning:

ఉశాని. ఆది.

రిగామాపామగరిరీ, మగరిగరిసరీసా, నిసరిరిసా. ఔరానాసామివినరా, వగలు తెలిసెలేరా చెనకకురా.

End:

తకఝం, నిసగగ, నెనుతధిం, టనవో, చెలియరో, వినవెయీ, గరినిసా, తకిటతకతరోం, గమతధింగిణతోం, ధరణిలో, సకలమునునే, తినచతురుడట, అలవాని.

Colophon : Nil.

S. స్వరజతి.

R. అసమగ్రము. వ్రాఁతచక్కనిది. తప్పులులేకపోలేదు. శైథిల్యగ్రంథపాతములు లేవనవచ్చు. గ్రంథాదిని "వీరభద్రయ్యస్వరజతి" అనియుంటవీరభద్రయ్య కర్తయే మోయనితోఁచెడి. గ్రంథలిపిలోనున్నది.

---

473. ఉషాపరిణయము.

USĀPARIṆAYAMU.

M. 316; 16×1½; L—46; ll.—8; G—1472.

Beginning :

శా॥ శ్రీకాంతాంఘ్రిసరోజసక్తమధుపంశ్శృంగారరత్నాకరం
శ్రీకంఠప్రముఖాఖిలామరగణస్తుత్య . దోర్విక్రమమ్ ।
లోకాభీష్టఫలప్రదానసురభూజంవిఘ్నసంహారకం
లోకేశస్తుతపాదపద్మయుగవిష్వక్సేనమాద్యంభజే ॥
"యేతీరుననంటేను" శ్రీకాంతా—శ్రీమహాలక్ష్మికి, కాంతా—నాయకుడైన శ్రీమహావిష్ణుయొక్క.

* * *

క॥ ఏకథలయందుపుణ్య, శ్లోక . . . చెప్పఁబడుసూరిజనముచే
నాకథలుపుణ్యకథలని, యాకర్ణింపుదురుపెద్దలతిహర్షమునన్.
ఆతీరునపెద్దలచే ఆకర్ణింపఁబడిన.

ఆ॥ భాగవతముతెల్పిపల్కుటచిత్రంబు, శూలికైనతమ్మిచూలికైన
విభులచేతవిన్నంతకన్నంత, తెలియవచ్చినంత తేటపరుతు.

వ॥ అనియీతీరుశ్రీమహాభాగవతమునందుద్వాదశస్కంధములలోనున్న లలిత స్కంధముకృష్ణమూలమైనటువంటిదశమస్కంధమునందువుషాపరిణయమనం బరగినకథావిధసూత్ర మేతీరుననంటేను.

* * *

End :

వ॥ అనియీవిధాన ద్వారకానగరము మహనీయ మరకతతోరణమండితస్తంభ సురభికుసుమమాలికాక్షతాలంకృతంబును, శంఖదుందుభిభేరీ మృదంగకలిత

ఘోషంబున, గలిగి, అతిమనోహరవిభవాభిరామంబైన ద్వారకానగరము
ప్రవేశించి, కామినీజనులుకర్పూరనీరాజనంబులనివాళింపనిజమందిరంబు....
కాముండుపరమానందభరితుండై అనిరుద్ధ వుషాకన్యకలకు వివాహము
సేయించి, ద్వారకానగరమందు నెలకొనిసుఖాలనుండెను.

క॥ శ్రీకృష్ణు.................................
గైకొనియిహపర సౌఖ్యము, లోకల్లోన్నతివహింతురవనీనాథా.

Colophon: Nil.

S. ఉషాపరిణయము. యక్షగానము.

R. సంపూర్ణము. వ్రాతయొకతీరు. తప్పులుగలవు. శైథిల్యగ్రంథపాతములుగలవు. గ్రంథకర్తృనామముని ర్దేశింపఁబడియుండలేదు.

474–475. కపోతవాక్యము. (బలభద్రదాశి.)

KAPŌTAVĀKYAMU. (Balabhadradāśi.)

M. 368; S—16×$1\frac{5}{8}$; L—25; ll.—5; G—400.

Beginning:

క్షీరసాగరమందు శేషునిశయ్యమీద,
వేడుక చేరిపరవుగనున్న శ్రీనరసింహుదలతు.

* * *

ద్విపద॥ అట్టిశ్రీహరిపాదమాత్మలోపలను, పట్టిసేవింతునాభక్తవత్సలుఁడు
సోమయబసువని...మీర, ప్రేమతోబలభద్రు పేరొనరించి
కరుణతోమన్నించిగారవంబునను, వరమిచ్చినొకమహావాక్యమూహించి

* * *

పక్షులుచేసినపరవుపకార, మే...గానంబుగా నెల్లవారలకు
కప్పరచెన్నుండికథతనపేర, చెప్పుమన్నాడిట్టిచరితమంతయును.

End:

క॥ కడలేనికర్మవారిధి, కడవెళ్లఁగనింతలేకకళవెళపడుచున్
పొడగంటినిన్నుకన్నుల, కడగంటనుకరుణజూడుకప్పరనిలయా.

మధ్యనడలూ. అనియీాకథాసితి.

అఖిలలోకములందువినుతికెక్కినజగద్విఖ్యాతుపేర

* * * , చెలువొందుకర్పరచెన్నునిపేరను.

హరిదాసుఁడనంగమదినిమించి, మరుఁడన్నభాతినిమహి వెలయువాని.

Colophon:

సోమయసోముకుశుభగుణాన్వితయైన, భామమల్లాంబికకుపట్టియైన

ధరవెలయుబలభద్రదాశిచెప్పెనుయీా, చరితంబుకర్పరచెన్నునిపేరను.

S. కపోతవాక్యము.

R. సంపూర్ణము. వ్రాఁతమంచిదే. తప్పులుగలవు. శైథిల్యముగలదు. గ్రంథపాతములుసూపట్టు. విశేషములుదాహృతమువలనం దెలియుఁడు.

This work is Kapōtavākyamu by Balabhadradāśi, son of Sōmaya and Mallāmbika and is dedicated to Karpara Cennu.

475. M. 369 $13\frac{1}{2}\times1\frac{1}{4}$ 40 అసమగ్రము.

R. పూర్వగ్రంథమునకునుదీనికినిపాఠభేదములుకన్పట్టుచున్నవి.

476–477. కిరాతార్జునీయము. (శంబరధరుఁడు.)

KIRĀTĀRJUNĪYAMU. (śambaradhara.)

M. 190; S—$14\times1\frac{1}{4}$; L—15; ll.—7; G—480.

Beginning:

ఉ॥ శ్రీనగజాతజాహ్నవియుచీటికిమాటికివాదుచేయఁగా
మానకయిద్దరంఘ్రులకుమ్రొక్కవ్రమొక్కుచునల్కదీయఁగా
మేనకపుత్రినంగమునమేదినిగంగనుమౌళినుంచిన
న్మానమొనర్చుశంభుఁడొలిమాకునొసంగుతమీాప్సితార్థముల్.

వ॥ అనినుతియించి యీాకృతికధీశ్వరుఁడగు యీాజగదీశ్వరు నేమని వినుతింపుచున్నారు.

ఆట తాళం.

నిత్యనిర్మలమోహనాంగానిగమసాంగాసంతతసత్యజనాంతరంగాశంభులింగా,

* * *

End:

వ॥ అనిమంగళతూర్యంబులు మ్రోయగాచనుదెంచిఅన్నకు సాష్టాంగంబుగావించి
తమ్ములనాలింగనంబుసగారవించి సహృదయుండై వనవాసాజ్ఞాతవాసంబులు
నిర్వర్తించి, అనంతరంబసక్రోధపాపాత్ములగు దుర్యోధనాది యోధులదును
మాడిశ్రీకృష్ణసహాయంబుననభయులై ధర్మరాజునుపట్టాభిషిక్తునింజేసి సకల
భోగభాగ్యంబులనుభవింపుచు, ప్రత్యూషబహుళతిమిరాదిత్యుఁడు సత్కీర్తి
భారతిసన్నిభసప్రత్యులన్మతివ్రతుఁడుహరినిత్యుడనాగాంబయప్పనిబ్రియమెస
గనుసుఖంబుండిరంత.

ద్వి॥ అనియిట్లుసకలలోకాధీశుపేర, వినుతసమ్మతివంద్యువిశ్వేశుపేర
పురణింపువురగంపుభూషణుపేర, గిరిచెమ్మరసనశృంగారునిపేర
వాణీశవినుతగీర్వాణీశుపేర, యేణాంకధరుఁడైనయీశ్వరుపేర
ఫాలలోచనసత్యపాలునిపేర, లీలతోశ్రీశంభులింగనిపేర.

Colophon:

అంకితంబుగ బొమ్మలాటశాసనుఁడు, పొంకమా ఘనకావ్యభూషణుఁడైన
సంబయ్యతమ్ముడుసరసుఁడౌనట్టి, శంబరధరుండుప్రశంభునిపేర
నెనయంగరచియించెనిదిలోకహితము, ఈచరిత్రంబుధాత్రీశులసభల
ఆచంద్రతారార్కమైయొప్పగాత.

R. సంపూర్ణము. వ్రాఁతలోఁదప్పులుగలవు. గ్రంథపాతశైథిల్యములులేవు. దేవ
నాగరిలిపిలోనున్న నెం. 477 గ్రంథమునీగ్రంథముస్వల్పములగుపాఠభేదము
లతోఁదుల్యముగనున్నవి. కానిదేవనాగరిలిపిగ్రంథములోకర్తృనామములే
దు. లేకున్ననుశంబరధరుఁడేకర్తయనిగ్రంథతౌల్యము నిర్ణాయకమగుచున్నది.

